




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 4 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి శనివారం 23 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...
# 12 మంది మృతి

- చైనాలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి ఘోర ప్రమాదం
- యెల్లో రివర్‌పై కుప్పకూలిన రైల్వే వంతెన
- ఘటనలో 12 మంది కార్మికులు మృతి, నలుగురు గల్లంతు
- స్టీల్ కేబుల్ ఫెయిల్ అవడమే కారణమని ప్రాథమిక నిర్ధారణ
- ప్రపంచంలోనే అతిపెద్ద స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగా గుర్తింపు

వివరాలు 2లో..



## గాజాలో తీవ్ర కరవు నెలకొంది
### అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

- మధ్యప్రాచ్యంలో కరవును ప్రకటించడం ఇదే మొదటిసారి
- ఐరాస నివేదిక పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇజ్రాయెల్
- ఇదంతా హమాస్ చేస్తున్న తప్పుడు ప్రచారమని ఇజ్రాయెల్ ఆరోపణ
- వెంటనే కాల్పుల విరమణ జరగకపోతే పరిస్థితి మరింత తీవ్రం కానుందని హెచ్చరిక

వివరాలు 2లో..



## జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు
### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై అమిత్ షా తీవ్ర వ్యాఖ్యలు

- ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ వేడెక్కిన రాజకీయాలు
- ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే నక్సలిజం పెరిగిందని వెల్లడి
- ఆ తీర్పు లేకపోతే 2020 నాటికే నక్సలిజం అంతమయ్యేదని వ్యాఖ్య
- సుప్రీంకోర్టు వేదికను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని విమర్శ

వివరాలు 2లో..





## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావుకు చుక్కెదురు

- కాళేశ్వరం నివేదికపై కేసీఆర్, హరీశ్ కు ఎదురుదెబ్బ
- పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్ పెన్ పవర్:కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై తక్షణమే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈ పిటిషన్లపై వాదనలు విన్న హైకోర్టు...

వివరాలు 2లో..

## ఈ నెల 25న తెలంగాణ మంత్రివర్గ సమావేశం..
# స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం!!

- పంచాయతీ ఎన్నికల కోసం సెప్టెంబర్ 30 గడువు విధించిన హైకోర్టు
- ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం
- రిజర్వేషన్లు రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం ఇచ్చే అవకాశం



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 25న సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరగనుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ మంత్రివర్గ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఈ శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసే అవకాశం ఉంది.

## మీ నాన్న కేసీఆర్ కూడా
# థర్డ్ క్లాసే కదా?
### కేటీఆర్ పై జగ్గారెడ్డి ఫైర్



- కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ జగ్గారెడ్డి ఫైర్
- కాంగ్రెస్ పార్టీ చిల్లర పార్టీగా కనిపిస్తోందా? అని మండిపాటు
- కాంగ్రెస్ లేకపోతే అమెరికాలో జీతానికి పనిచేసేవాడివని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. "వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ

వివరాలు 2లో..

# అవినీతిపై సరికొత్త అస్త్రం..
### జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి



- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం

వివరాలు 2లో..

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి
# ద్రౌపదీ ముర్ము ఆమోదం



హైదరాబాద్ పెన్ పవర్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు చట్టరూపం దాల్చింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదించిన తర్వాత ఈ బిల్లును రాష్ట్రపతికి పంపారు. పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఇకపై ఆన్‌లైన్ గేమింగ్?పై ఈ నూతన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించే 'ప్రమోషన్ అండ్

వివరాలు 2లో..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు...
# తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శ
- అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం
- బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఈటల రాజేందర్ ఆగ్రహం

హైదరాబాద్ పెన్ పవర్:బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు అరెస్టును కేంద్ర సహాయ మం త్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం

వివరాలు 2లో..





## కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్

- కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- ఎరువుల కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్
- యూరియా కోసం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు వేసేవారని వెల్లడి
- ప్రస్తుత ప్రభుత్వ అసమర్థత వల్లే రైతులకు కష్టాలు అని ఆరోపణ
- రైతులను ఇబ్బంది పెట్టేవారి పతనం ఖాయమంటూ హెచ్చరిక

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా

వివరాలు 2లో..

- చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు
- చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన
- ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ
- హాజరుకానున్న ప్రధాని మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌తో పాటు 20 మంది నేతలు
- పాల్గొననున్న ఐరాస సెక్రటరీ జనరల్, ఇతర అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు
- సదస్సు ద్వారా తమ ప్రాబల్యాన్ని చాటుకోవాలని చూస్తున్న చైనా

# చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!
## మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు



హైదరాబాద్ పెన్ పవర్:చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఈ ఎమ్మెల్యేలను మార్చాల్సిందేనా?

# కొత్తవారు వస్తారా?

కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

**నాడు ఎమ్మెల్యేలు...**

నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు.

**కంట్రోల్ చేయడం ....**

వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు. అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది. అందుకే వార్నింగ్ లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మెల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

- మొదటి పేజీ తరువాయి

వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

# మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

- మొదటి పేజీ తరువాయి

మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?" అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు.

తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. "సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు" అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు.

పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతిచ్చారు

ఉపరాష్ట్రపతి ఎన్నికల వేళ రాజకీయాలు వేడెక్కాయి. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డి తన తీర్పు ద్వారా నక్సలిజానికి పరోక్షంగా ఊతమిచ్చారని, ఆయన నక్సలిజం మద్దతుదారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఢిల్లీలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, "జస్టిస్ సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి సహకరించిన వ్యక్తి. ఆయన ఇచ్చిన సల్వా జుడుం తీర్పు వల్లే దేశంలో నక్సల్ ఉగ్రవాదం ఏళ్లపాటు కొనసాగింది. ఒకవేళ ఆ తీర్పు రాకపోయి ఉంటే, 2020 నాటికే నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేవాళ్లం," అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడికి తలొగ్గి ఇలాంటి వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టిందని, సుప్రీంకోర్టు వంటి పవిత్రమైన వేదికను దుర్వినియోగం చేసిందని ఆయన విమర్శించారు.

**ఏమిటీ సల్వా జుడుం తీర్పు?**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులను ఎదుర్కోవడానికి 2005లో అప్పటి ప్రభుత్వం గిరిజన యువతతో 'సల్వా జుడుం' పేరుతో ఒక పౌర సైన్యాన్ని ఏర్పాటు చేసింది. వీరికి ఆయుధ శిక్షణ ఇచ్చి స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా నియమించింది. అయితే, ఈ దళంపై మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం 2011లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. పౌరులకు ఆయుధాలిచ్చి ప్రభుత్వమే హింసను ప్రోత్సహించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేస్తూ సల్వా జుడుంను రద్దు చేసింది. కాగా, అధికార ఎన్డీఏ కూటమి తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఆయన తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత.

# గాజాలో తీవ్ర కరవు నెలకొంది

## అధికారికంగా ప్రకటించిన ఐక్యరాజ్యసమితి

గాజా నగరంలో తీవ్ర కరవు స్థితి నెలకొందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రాచ్య చరిత్రలో ఒక ప్రాంతంలో కరువును ప్రకటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అయితే, ఈ నివేదికను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇదంతా హమాస్ ప్రచారం చేస్తున్న అబద్ధమని కొట్టిపారేసింది. దీంతో గాజాలో వాస్తవ పరిస్థితులపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపీసీ) అందించిన నివేదిక ఆధారంగా ఐరాస ఈ ప్రకటన చేసింది. గాజా నగరంతో సహా దాదాపు 20 శాతం ప్రాంతంలో కరవు పరిస్థితులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. వెంటనే కాల్పుల విరమణ జరిగి, మానవతా సాయం అందకపోతే ఖాన్ యూనిస్, దీర్ అల్-బలా వంటి దక్షిణ ప్రాంతాలకు కూడా ఈ సంక్షోభం విస్తరించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. జెనీవాలో జరిగిన సమావేశంలో ఐరాస సహాయ ప్రధాన అధికారి టామ్ ఫ్లెచర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా నివారించదగిన కరవు అని అన్నారు. ఇజ్రాయెల్ క్రమపద్ధతిలో అడ్డంకులు సృష్టించడం వల్లే సరిహద్దుల్లో ఆహార సరఫరా నిలిచిపోయిందని ఆయన ఆరోపించారు. "ఇది మనందరినీ వెంటాడే కరవు" అని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఆకలిని ఒక ఆయుధంగా ఉపయోగించడం యుద్ధ నేరమని ఐరాస మానవ హక్కుల అధికారి వోల్కర్ టర్క్ పేర్కొన్నారు.

మరోవైపు, ఐరాస నివేదికను ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తప్పుడు, పక్షపాత నివేదిక అని పేర్కొంది. "గాజాలో కరవు లేదు. ఈ నివేదిక హమాస్ చెబుతున్న అబద్ధాలపై ఆధారపడి ఉంది" అని ఆరోపించింది. గాజాకు సహాయ సరఫరాను పెంచేందుకు తాము అన్ని చర్యలూ తీసుకుంటున్నామని ఇజ్రాయెల్ సైనిక సంస్థ 'కోగాట్' తెలిపింది.

**కరవు నిర్ధారణ ఇలా...!**

ఒక ప్రాంతంలో కరవును ప్రకటించాలంటే ఐపీసీ కొన్ని కఠినమైన నిబంధనలను పాటిస్తుంది. జనాభాలో కనీసం 20 శాతం కుటుంబాలు తీవ్ర ఆహార కొరతను ఎదుర్కోవడం, 30 శాతం చిన్నారులు తీవ్ర పోషకాహార లోపంతో బాధపడటం, ప్రతి 10,000 మందిలో ఇద్దరు పెద్దలు లేదా నలుగురు చిన్నారులు ఆకలితో మరణించడం వంటివి ఈ నిబంధనలలో ముఖ్యమైనవి. గాజాలో ఈ పరిస్థితులు ఉన్నాయని ఐపీసీ నిర్ధారించింది. అయితే, ఘర్షణల కారణంగా మరణాల సంఖ్యను కచ్చితంగా ధృవీకరించడం కష్టంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలో సోమాలియా, దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో కరవును ప్రకటించినా, మధ్యప్రాచ్యంలో ప్రకటించడం ఇదే తొలిసారి. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత మొదలైన ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 60,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

# చైనాలో కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి... 12 మంది మృతి

చైనాలో నిర్మిస్తున్న ఓ భారీ రైల్వే వంతెన నిర్మాణంలో ఉండగానే కుప్పకూలింది. యెల్లో రివర్‌పై శుక్రవారం జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురి ఆచూకీ గల్లంతైంది. సిచువాన్-కింగ్‌హై రైల్వే ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో సైట్‌లో ప్రాజెక్ట్ మేనేజర్‌తో సహా మొత్తం 16 మంది ఉన్నట్లు 'పీపుల్స్ డైలీ' వెల్లడించింది. స్టీల్ కేబుల్ తెగిపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. ఈ ఘటనలో పది మంది అక్కడికక్కడే మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చైనాలో రెండో అతిపెద్ద నది అయిన యెల్లో రివర్‌పై నిర్మిస్తున్న తొలి రైల్వే స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జి ఇదే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలోనే అతిపెద్ద స్పాన్ డబుల్-ట్రాక్ స్టీల్ ట్రస్ ఆర్చ్ బ్రిడ్జిగానూ ఇది గుర్తింపు పొందింది. వంతెనకు చెందిన ప్రధాన ఆర్చ్ భాగం ఒక్కసారిగా నదిలో కూలిపోయిన దృశ్యాలను చైనా సెంట్రల్ టెలివిజన్ (సీసీటీవీ) ప్రసారం చేసింది. సమాచారం అందుకున్న వెంటనే వందలాది మంది సహాయక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

చైనాలో భద్రతా ప్రమాణాల అమలు బలహీనంగా ఉండటంతో ఇలాంటి నిర్మాణ ప్రమాదాలు తరచూ జరుగుతుంటాయని విమర్శలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా షెన్‌జెన్ నగరంలో ఓ రైల్వే నిర్మాణ ప్రదేశం కూలి 13 మంది కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే.

# అవినీతిపై సరికొత్త అస్త్రం..

అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. "ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది" అని ప్రధాని వివరించారు.

ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు.

స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి

ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

## కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్

- మొదటి పేజీ తరువాయి

బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. "సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు" అని కేటీఆర్ తెలిపారు. "పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని" కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని" అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. "జై కిసాన్.. జై కేసీఆర్" నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

- మొదటి పేజీ తరువాయి

చూస్తోందని మండిపడ్డారు. రాంచందర్ రావును, పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**అరెస్టులపై ఈటల రాజేందర్ ఆగ్రహం**

బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది అరెస్టులు కాదని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాగా, జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ నేడు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం

- మొదటి పేజీ తరువాయి

రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025' బుధవారం (ఆగస్ట్ 20) లోక్‌సభలో ఆమోదం పొందింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు, ప్రతిపక్షాల నిరసనల మధ్య పాస్ అయింది. గురువారం (ఆగస్ట్ 21) ఈ బిల్లును రాజ్య సభలో ప్రవేశపెట్టగా.. లోక్ సభలో మాదిరిగానే ఇక్కడ కూడా విపక్షాల ఆందోళనల మధ్యే బిల్లు పాస్ అయ్యింది.

రియల్ మనీ గేమింగ్ (పోకర్, ఫాంటసీ స్పోర్ట్స్) నిషేధించడం, ఈస్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించడం దీని లక్ష్యం. అలాగే భారత్‌ను గ్లోబల్ గేమింగ్ హబ్‌గా మార్చాలని కూడా టార్గెట్ ?పెట్టుకున్నారు. ఈ బిల్లు ప్రకారం సెంట్రల్ ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. ఇది గేమ్స్‌ను ఈస్పోర్ట్స్, ఎడ్యుకేషనల్, సోషల్, రియల్ మనీ గేమ్స్ అని నాలుగు రగాలు వర్గీకరిస్తుంది.

రియల్ మనీ గేమ్స్ ను ఆఫర్ చేయొద్దు, వాటికి సహకారం అందివొద్దు.. అడ్వర్టైజ్‌మెంట్?నూ నిషేధించారు. బ్యాంకులు కూడా వీటి లావాదేవీలు చేయకూడదు. రియల్ మనీ గేమ్స్ నిర్వహిస్తే మూడేండ్ల జైలు లేదా రూ.1 కోటి జరిమానా విధిస్తారు. రెండూ కూడా విధించవచ్చు. వీటిని అడ్వర్టైజ్ చేస్తే రెండేండ్ల జైలు, రూ.50 లక్షల ఫైన్?. మళ్లీమళ్లీ చేస్తే ఐదేండ్ల జైలు, రూ.2 కోట్ల ఫైన్? విధిస్తారు. ఇవి కాగ్నిజబుల్, నాన్-బెయిలబుల్ నేరాలు. వీటిని ఆడేవారిని బాధితులుగా పరిగణిస్తారు.

## హైకోర్టులో కేసీఆర్, హరీశ్ రావుకు చుక్కెదురు

- మొదటి పేజీ తరువాయి

పిటిషనర్లు కోరినట్లుగా స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది. మూడు వారాల్లోగా ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దీంతో బీఆర్ఎస్ నేతలకు తాత్కాలికంగా నిరాశే తప్పలేదు.

విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను తొలుత శాసనసభలో ప్రవేశపెడతామని, ఆ తర్వాతే దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన కోర్టుకు వివరించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని న్యాయస్థానానికి స్పష్టంగా తెలియజేశారు. మరోవైపు, ఈ నివేదిక ఇప్పటికే పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్నట్లయితే, దానిని తక్షణమే తొలగించాలని కూడా ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించడం గమనార్హం.

# వరద తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి





- డిఆర్వో కొత్త మాధవి

**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**వరద ప్రభావం తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలని డిఆర్ఓ కొత్త మాధవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమలాపురం నియోజవర్గం అల్లవరం మండలం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలెం, బోడసకుర్రు గ్రామాల్లోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి వరద ఎక్కువైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలన్నారు.వరద తాజా పరిస్థితిపై స్థానిక అధికారులతో సమీక్షించారు.గోదావరి వరద ప్రభావం తగ్గే వరకు అధికారులు అంతా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.వరద తాజా పరిస్థితి,పై రెవిన్యూ విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, ఫిషరీస్, ఐసిడియస్, తదితర శాఖల అధికారులతో చర్చించారు. 8, 9 నెలల గర్భిణీ స్త్రీలను సమీప పిహెచ్సీ, సిహెచ్సి లకు తరలించాలని, ఒక్క గర్భిణీ కూడా ఇంటి వద్ద ఉండకుండా మరొక సారి పరిశీలన చేసుకోవాలన్నారు. నివాస ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసాను ఇచ్చారు. విద్యుత్తు సరఫరా నిత్యవ సరాలు సహాయక భద్రత చర్యల కొరకు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల నియంత్రణ ఫీవర్ సర్వే ముమ్మరంగా సాగుతుందన్నారు.నదిలో ప్రయాణించడం, వరద నీటిలో ఈతకు వెళ్ళడం,చేపలు పట్టడం, స్నానాలకు వెళ్ళడం లాంటివి చేయరాదన్నారు సూచించారు. ముంపు బారినపడిన కాజువే లు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు. ముంపు ప్రాంత వాసులకు రక్షిత మంచి నీటి సరఫరాలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో సిద్ధంగా ఉంచామన్నారు.పల్లి పాలెంలో రేషన్ డిపో ను సందర్శించి నిల్వలను పరిశీలించారు.వరద హెచ్చరికలకు అనుగుణంగా వరద పరిస్థితి పై స్థానిక బృందాలు సహాయక చర్యలు



చేపడతాయన్నరు.ప్రజలు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరసింహారావు,అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ సి హెచ్ వి భరత లక్ష్మి, వైద్యులు డాక్టర్ స్పందన స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక చవితి మండపాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరి



**మండపేట. పెన్ పవర్ ఆగస్టు 22 :** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండపాల ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్ విజ్ఞప్తి చేశారు. మండపాల ఏర్పాటుకు ఎటువంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం అనుమతులు పొందితే సరిపోతుందన్నారు.

ఆన్‌లైన్ ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించామని డీఎస్పీ వివరించారు. సింగిల్ విండో విధానం ద్వారా వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చెప్పారు. వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలనుకునే కమిటీ సభ్యులు %స్త్రుఘఅవంస్త్రభ్ఖిజ.అవ్% వెబ్‌సైట్ ద్వారా కొత్త దరఖాస్తు క్లిక్ చేసి, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తులో నిర్వాహకుల పేరు, మొబైల్ నంబర్, ఇమెయిల్, చిరునామా, అసోసియేషన్, కమిటీ సభ్యుల వివరాలు, వారి ఫోన్ నంబర్లు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, నిమజ్జనం తేదీ, ఉపయోగించే వాహనాలు తదితర వివరాలు పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తు అనంతరం సంబంధిత ప్రాంగణాన్ని పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని డీఎస్పీ రఘువీర్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# మునిగినది అమరావతి కాదు వైసీపీ పార్టీ భవిష్యత్.



**మండపేట.పెన్ పవర్.ఆగస్టు 22** :చంద్రబాబు విజనరి తో రాజధాని అమరావతి నిర్మాణం తో రాష్ట్ర యువతకు భవిషత్తు.
సల్మాన్ హుస్సేన్
తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి.
టీడీపీ కార్యాలయం మండపేట:
జగన్ సొంత అడ్డ పులివెందులలో ఇటి వల్ల జరిగిన ఎన్నికలలో వైస్సార్ పార్టీ డిపాజిట్ రాక పార్టీ పరిస్థితి అయోమయం లో పడింది.భారత్ దేశ రాజకీయ పండితుల చూపు చంద్రబాబు అమోఘమైన సుపరిపాలన చూసి ఆశ్చరయ్య పోతున్న సమయం లో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమ్మలు సూపర్ సిక్స్ పథకాలు అమలు సూపర్ హిట్ గా ప్రజలలోకి వెళ్లడంతో చటికిలప డిన వైస్సార్ శ్రేణులు. రాబోయే రోజులలో వైస్సార్ పార్టీ మునిగిపోయే నావలా గల్లంతు అవడం ఖాయం.
మునిగింది పార్టీ పరువు పులివెందుల లో అయితే రాజధాని అమరావతి ములగింది అని మతి బర్మించి గగ్గోలు పెడుతున్న వైసీపీ అధిష్టానం.

ఫేక్ ప్రచారలకు అడ్డా గా మారిన వైస్సార్ పార్టీవారి కి సమాజం మీద గౌరవం, రాష్టం మీద ప్రేమ అభిమానం ఏకోసన కనబడడంలేదు,వైస్సార్ పార్టీ కుటిల రాజకీయా క్రీడ కు రాష్ట్ర భవిష్యత్, భవితరాల భవిషత్తు సర్వనాసననీకె జగన్ కంకణం కట్టు కున్నాట్లు కనబడుతుంది.
ఆందుకే సైకో 5 సం “పరిపాలన లో వరదల సమయములో అతి వేగముగా ప్రవహించే వరద నీటి లో 2 భారీ పడవలను నీటీ ప్రవాహ%శీ%లో వదిలి విజయవాడ కృష్ణ బ్యారేజ్ డి కొట్టి బ్యారేజ్ను డేమేజ్ చేసి రాజధాని అమరావతి ములిగిపోతే చంద్రబాబు పరిపాలన విజయవంతం కా కుండ చంద్రబాబు పరిపాలన మీద బుర్రద చల్లి అప్రరిస్ట పాలు చేయవచ్చని సైకో జగన్ పన్నీన పన్నాగము వికటించి%శీ%దీ.శాసనసభ ఎన్నికలలో అతి ఘోరం గా ప్రజలు ఓడించిన తన సైకో పిచ్చి చేష్టలతో మరల ప్రజలను తప్పు దోవ పట్టిడి%శీ%చడానికి పెయిడ్ మీడియా మాధ్యమల ద్వార్రా రాజధాని అమరావతి మునిగింది అంటుఫేక్ ప్రచారంనికి తెరలేపుటున్నరు.
ఎక్కడో పాకిస్తాన్ దేశంలో వరద నీటిలో ములిగిన ప్రాంతాలను రాజధాని అమరావతి లోనే ఆ మునిగిన చెరువులు ఉన్నట్లు చూపించడం వాళ్ల సైకో మైండ్ గేమ్ కు పరాకాష్ట.సాధారణముగా కురిసే వర్షలకు వర్షం నీరు పంటభూ ములలో ఉండడం సహజం.
జగన్ మీడియా మాధ్యమాలలో వచ్చిన వార్తలు నిజమే అయితే రాజధాని అమరావతి లో ఉన్న తాడేపల్లి ప్యాలస్ ను ముంపు ప్రాంతాము లో ఎందుకు జగన్ నిర్మాణం చేసుకున్నాట్లు
ఈ 5 సం”మునిగిన నీటిలో నుండే పరిపాలన చేస్తూ తన శాడిస్ట్ బ్యాచ్ తో రాజధాని అమరావతి నుండీ జగన్ సైకో బ్యాచ్ మర్రపడవలపై తిరుగుతూ పరిపాలన సాగించరా ?
ఇకనైనా రాష్ట్రప్రజల కోసం మనుషూలు గా మార్పు చెంది భావి తరాల భవిషత్తు కోసం రాష్ట్ర ప్రజలు కోసం పనిచెయలి, మీ మైండ్ గేమ్సేకు బోర్లా పడే అమాయక ప్రజలు ఎవరు లేరని, ఇకనైనా వైసీపీ పార్టీ తమ తప్పులు తెలుసుకొని మెలగలని మర్రో సారి ప్రజా అగ్రహ%శీ% చవి చూడవలసి ఉంటదని తెలియజ్ స్తూన్నాను.


# మునిగిపోయేది కూటమి ప్రభుత్వం.

కౌన్సిలర్ మందపల్లి రవికుమార్.



**మండపేట. పెన్ పవర్ ఆగస్ట్ 22 :**త్వరలో మునిగి పోయేది కూటమి ప్రభుత్వం అని మండపేట 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్ అన్నారు. టీడీపీ నాయకులు సల్మాన్ హుస్సేన్ తన ద్వంద వైఖరి, మేకపోతు గాంభీర్యం ప్రదర్శించకుండా ఉంటే మంచిదని హెచ్చరించారు. నిజానికి మునిగిపో యేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఇటీవల సాక్ష్యాత్తు సల్మాన్ నోటితోనే తమ పార్టీ వైఫల్యాలను బయటపెట్టారన్నారు. అర్హులకు పింఛన్లు తీసేయడం మంచిది కాదని ఏడ్చి గగ్గోలు పెట్టారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తారన్నారు. వాళ్ళు ఏమైనా అమాయకులు అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ప్రజలు తెలివైన వాళ్ళనీ వారికి అన్నీ తెలుసన్నారు. వారి పార్టీ వైఫల్యాలను వారే బయటపెట్టినందుకు అభినందిస్తున్నాననీ పేర్కొన్నారు. ఆయన చెప్పింది అక్షరాల నిజమన్నారు. వారి పార్టీ అర్హులకు అన్యాయం చేస్తూ తూతూ మంత్రంగా పథకాలు అమలు చేస్తూ లేని గొప్పలు చెప్పుకుంటుందనీ విమర్శించారు. ఒకప్పుడు షరతులు లేని పథకాలు అమలు చేస్తాం అన్నారనీ నేడు ప్రతి పథకంలోనూ ఏరివేత పెట్టీ తీవ్ర అన్యాయం చేస్తున్నారనీ విమర్శించారు. ఇందుకు వారి ప్రకటనలే సాక్ష్యమన్నారు. ఆయన ప్రకటనతో అయినా కూటమి నేతలు అందరూ సిగ్గు తెచ్చుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసిపి కే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుసుకోవాలనీ హితవు పలికారు.

# గాజుల అలంకరణతో శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి దర్శనం



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 2:** శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు పట్టణంలోని శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు..శ్రీ సుబ్బాలమ్మ నూకాలమ్మ రాజ్యలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ, కార్యనిర్వహణ అధికారి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు..అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ నిర్వహించారు.

# వాడపల్లిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు - పోటెత్తిన మహిళా భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం ఉదయం విశేషంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడ్డాయి. వందలాది మహిళా భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో వ్రతపూజల్లో పాల్గొన్నారు.
వ్రతంలో పాల్గొన్న మహిళలకు దేవస్థానం వారు వరలక్ష్మి రూపును అందజేశారు. భక్తులకు ప్రసాదంగా పులిహోర, లడ్డు వితరణ చేశారు. ఉదయం స్వామివారికి అష్టోత్తర పూజ, శ్రీ లక్ష్మీ సహిత వెంకటేశ్వర హోమం నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా పర్యవేక్షించారు. పూజా కార్యక్రమం అనంతరం ఏడు వారాల వెంకన్న స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అందరివాడు మెగాస్టార్ చిరంజీవి

- ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం. పెన్ పవర్ ఆగస్టు 22:**కోట్లాదిమంది అభిమానుల హృదయాలను తన విలక్షణమైన నటనతో గెలుచుకున్న మెగాస్టార్ చిరంజీవి అందరివాడని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. తెర మీదే కాదు తెర వెనక కూడా ఎన్నెన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న రియల్ హీరో పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా అమలాపురం గడియారస్తంభం వద్ద మెగాభిమానులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆయన మాట్లాడారు.మెగా అభిమానుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు,నామన రాంబాబు,చిరంజీవి ఫాన్స్ అధ్యక్షులు నల్లా చిట్టిబాబు, యేడిద శ్రీను,నల్లా రాంబాబు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ,నల్లా శ్రీధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ,మాజీ జడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ,మెట్ల సత్య,ఇసుకపట్ల రఘుబాబు, అకేటి పెద్ద,బొర్రా వెంకటేశ్వరరావు,ఆకుల బుజ్జి,కంచిపల్లి అబ్బులు, దున్నాల దుర్గా,పిండి రాజా,ఆశెట్టి ఆదిబాబు,నల్లా మల్లిబాబు, కొప్పుల నాగ మానస,పేరూరి విజయలక్ష్మి చిరంజీవి యువత, అభిమానులు పాల్గొన్నారు.

## పట్టణం లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 22:** పట్టణం లోని దేవాంగులు వీధిలో వేంచేసియున్న శ్రీ సుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రావణ మాస చివరి శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో దాదాపు 900 మంది పాల్గొన్నారు. అర్చకులు కాల్దారి శర్మ. పర్యవేక్షణలో పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఆర్ రఘు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులు చేశారు.

ఆలయ చైర్మన్ అప్పన వీరన్న. పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు, యుర్రం శెట్టి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దాసరి రాముని జనసేన నాయకులు పరామర్శించిన లింగోలు పండు



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 22 :**కాపు ఉద్యమ నాయకులు
దాసరి రాము కుమార్తె కుమారి శేషా సాయి ప్రియాంక 22 ఏళ్ళ వయసులో క్యాన్సర్ తో పోరాడి అకాల మరణం చెందడం దురదృష్టకరం అని జనసేన నాయకులు లింగలు పండు పేర్కొన్నారు...
గుంటూరు లోని వారి స్వగృహం నందు జనసేన నాయకులు లింగోలు పండు , దాసరి రాము ని పరామర్శించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.?

## ఆశ్రమ పాఠశాల బాలికలతో పనులు చేయించలేదు. వక్రీకరించారు హెచ్.ఎం డి.శాంతిమతి....

**అడ్డతీగల ,పెన్ పవర్ ,ఆగస్టు 22:** గత సంవత్సరం స్వర్ణాంధ్ర ,స్వచ్ఛఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమంలో తీసిన ఫోటోలను,గత మంగళవారం ఆశ్రమ పాఠశాల బాలికలతో పనులు చేస్తున్నారు, అంటూ ఆ ఫోటోలను వక్రీకరించారని ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డి. శాంతమతి తెలిపారు. తమ పాఠశాలలో పిల్లలతో ఇటువంటి పనులు ఎప్పుడూ చేయించలేదని ఇటువంటి ప్రచారాలు చేయడం వల్ల స్కూల్లో చదివే పిల్లలు భవిష్యత్తు దెబ్బతింటుందని దయచేసి ఇటువంటి ప్రచారాలు ఎవరు చేయవద్దని హెచ్.ఎం శాంతి మతి తెలిపారు.



## పుష్కర ఎత్తిపోతల పథకం పునర్నిర్మానానికి నిధులు మంజూరు పట్ల హర్షం.

- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపిన పాఠంశెట్టి సూర్యచంద్ర..



**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 22:**శిధిలావస్థలో ఉన్న తాళ్లూరు పుష్కర ఎత్తుపోతల పథకం పునర్నిర్మానానికి గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 52 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల సామాజిక ఉద్యమకారుడు, జగ్గంపేట స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర హర్షం వ్యక్తం చేశారు. పైపులైన్ లీకేజ్,మోటార్ల రిపేర్లుతో పాటు పలు సమస్యలతో 2023వ సంవత్సరంలో సుమారు 30 వేల ఎకరాలలో పంటలు పండకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం మరుపురాని సంఘటన అని అన్నారు.ఎట్టకేలకు పథకం పునర్నిర్మాణానికి 52 కోట్లు నిధులు మంజూరు చేసిన ముఖ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు,తాళ్లూరు పుష్కర ఆయకట్టు రైతులు పక్షాన పాఠంశెట్టి సూర్యచంద్ర హృదయపూర్వక అభినందనలతో పాటు, కృతజ్ఞతలు తెలియజేసారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలు





**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 22 :**డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమములో బాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు,మాదకద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జిల్లాలో గల జూనియర్ కళాశాల పిల్లలకు మిరియం జూనియర్ కళాశాల నిర్వహించుట జరగినది. కళాశాల నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులను పాల్గొనే అవకాశము కల్పించుట జరిగినది.ఈ కార్యక్రమములో డా. సి.హెచ్.వి. భారత లక్ష్మీ, లెప్రసీ, ఎయిడ్స్ , టి.బి. అధికారి మరియు పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఏ. బుజ్జి బాబు, జిల్లా సూపర్వైసర్ వారి ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమము లో బాగముగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి డా. సి.హెచ్.వి. భారత లక్ష్మీ, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్ %ు% టి.బి. అధికారి వారు మాట్లాడుతూ డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లాను "హెచ్.ఐ.వి./ఎయిడ్స్ రహితముగా" చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా జిల్లా స్టయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విజేతలుగా నిలిచి డా. బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు గుర్తింపు తేవాలని ఆశించారు.

ఈ జిల్లా స్థాయి పోటీలలో మూడు జూనియర్ కళాశాలు విజేతలుకు మొదటి స్థానము ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలమూరు బి. యోగా శ్రీవల్లీ, వి. సంధ్య, బహుమతి 5000/-, రెండో స్థానము, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముమ్మిడివరమ్ జి. కనకమహాలక్ష్మి, జి. శాంతి, బహుమతి 4000/-, మూడవ స్థానము శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, రాజోలు బి.ఎస్.ఎన్. సౌమ్య, ఎస్. అలేఖ్య బహుమతి 3000/- గెలుపొందారు. వీరిని రాష్ట్ర స్థాయి లో జరిగే క్విజ్ పోటీలకు ఎంపిక చేయడము జరిగినది.

ఈ కార్యక్రమంలో పి. బాలాజీ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్, ఏ. బుజ్జి బాబు, జిల్లా సూపర్వైసర్, ఎమ్. వి. రత్నం రాజు, జిల్లా మానిటరింగ్ డేటా ఆఫీసర్, జి. కవిత, కౌన్సిలర్, రామ రాజు, కౌన్సిలర్, ఏరియా ఆసుపత్రి, తమ్మేమేశ్వర రావు, ప్రిన్సిపల్, మిరియం కళాశాల,శ్రీనివాస్ ప్రాజెక్టు మేనేజర్, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ పాల్గొన్నారు.



## అత్యంత అద్భుతంగా ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతం

1000 మంది పైగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళ భక్తులు







**ఆత్రేయపురం పెన్ పవర్ ఆగస్టు 22:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసియున్న శ్రీ జగన్మోహిని కేశవ %ు% గోపాల స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతము శుక్రవారం విశేషంగా నిర్వహించారు. మహిళా భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రతపూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణమంతా మహిళా భక్తులతో కిక్కిరిసింది. ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామచార్యులు అత్యంత అద్భుతంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న భక్తులకు

ఆలయ నిర్వాహకులు ఉచితంగా పూజా సామాగ్రి, శ్రీ అమ్మవారి రూపాలు, గాజులు, జాకెట్ ముక్కలు, కంకణాలు అందజేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిపి తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి. వెంకటరమణమూర్తి



మాట్లాడుతూ, భక్తులు, దాతలు, గ్రామస్థులు కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ అధికారులు ఏ. శ్రీనివాస్, దత్తు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

### శరభవరం రైతు సేవా కేంద్రంలో

## యూరియా ఎరువుల పంపిణీ..





రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు...

**దేవీపట్నం,పెన్ పవర్,ఆగస్టు22:** దేవీపట్నం మండలంలోని శరభవరం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా ఎరువుల బస్తాలను సర్పంచ్ కొమరం లక్ష్మీదేవి, సర్పంచ్ తుర్రం రమాదేవి, ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, మండల వ్యవసాయ శాఖ అధికారిని సత్యదేవి మరియు కూటమి నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యదేవి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రకృతి వ్యవసాయంపై ఆధారపడి సేంద్రియ ఎరువులు వాడుతూ సంప్రదాయ పంటలు పండించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ సంవత్సరం శరభవరం రైతు సేవా కేంద్రానికి 267 యూరియా ఎరువుల బస్తాలు వచ్చాయని, వీటిని శరభవరం, దేవారం గ్రామపంచాయతీలతోపాటు ముంపు గ్రామాల రైతులకు ఒక్కో రైతుకి ఒక్క బస్తా చొప్పున రూ.267 రూపాయలకు అందజేస్తున్నట్టు వివరించారు. రైతులు తప్పనిసరిగా భూమి 1బి జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మెంబర్ జొన్నల నాని, కొమరం శ్రీనివాసు దొర, ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర, మాజీ ఎంపీటీసీ మడకం శ్రీనివాసు దొర, టిడిపి మాజీ మండల ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాసు, పెసా ఉపాధ్యక్షులు కొమరం నాగు, కుంజం తాతాజీ, చవలం విద్యాసాగర్,అడబాల వీరభద్రరావు,సోదే పెద్ద, రైతులు మరియు వ్యవసాయ సహాయకురాలు కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వృధా పట్టదా..?

**ఏలూరు ఆగస్టు 22 పెన్ పవర్:** దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలో మసీదుపాడు, కొత్తపల్లి, వేగవరం కాలనీలో పగలు దీపాలు వెలుగుతున్నాయి విద్యుత్ వృధా అవుతున్నా పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి బాబును వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.



వేగవారం లో పట్టపగలే వెలుగులు

# శాంతించిన గోదావరి,శబరి







**-ఊపిరి పీల్చుకున్న బాధితులు**

**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 22.**ఎగువన కురిసిన భారీ వర్షాలు తగ్గుముఖం పట్టడం, గోదావరి,శబరి నదులు శాంతించి వరద తగ్గుముఖం పట్టడంతో నిర్వాసిత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద ఉదయం 5 గం 49.50 వద్ద వరద ప్రవహిస్తుండగా సాయంత్రం 7 గం 43.90 వద్ద వరద ప్రవహిస్తుండడంతో రెండవ ప్రమాద హెచ్చరిక ను అధికారులు తొలగించార.వరద ముంపు వలన మండల కేంద్రంలోని 205,శబరి కొత్తగూడెం గ్రామంలోని 80 కుటుంబాలను రీ హ్యాబిటేషన్ సెంటర్ లకు తరలించామని ఎస్ డి సి వై వెంకటేశ్వరరావు,తాసిల్దార్ కే శ్రీనివాస్ తెలిపారు.రీ హ్యాబిటేషన్స్ సెంటర్లో ఉన్న వారికి కందిపప్పు,నూనె,ఉల్లిపాయలు,దుంపలు,సాల్ట్,పాల ప్యాకెట్ లు స్థానిక సర్పంచ్ హేమంత్ గాంధీ,వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు,గడ్డిపాటి ప్రసాద్, దాసరి నరేంద్ర అందించారు.ఇంకా కొన్ని ఇల్లు వరద ముంపు లోనే ఉన్నాయి.కొంద్రాజుపేట, మురుమూరు,పంద్రాజు పల్లి రహదారులు వరద ముంపులోనే ఉన్నందున రాకపోకలు నిలిచిపోయాయి.

## కవిరత్న పొలమూరి కి సత్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 22:** అంబాజీపేట లో మెగాస్టార్ డా.చిరంజీవి 70 వ.జన్మదినోత్సవ సంబరాల్లో భాగంగా స్థానిక ప్రముఖ సామాజిక సహజకవి, కవిరత్న వెంకట్ పొలమూరి ని మెగాస్టార్ అభిమానునులు ఘనంగా సత్కరించారు. వెంకట్ పొలమూరి పుర ప్రముఖులకు, మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొర్లపాటి వెంకటేశ్వరరావు ( ఢిల్లీ), శిరిగినీడి వెంకటేశ్వరరావు , కొర్లపాటి గోపి ,నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు,అరిగెల సూరిబాబు, దొమ్మేటీ వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ ,రవణం రాము, ఉందుర్తి నాగబాబు , ముత్తాబత్తుల ప్రశాంత్ .గోసంగి సత్యనారాయణ,సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, మేడిది జానకీ ప్రసాద్,పత్తి దత్తుడు, సుంకర పేరయ్య నాయుడు, సూదాబత్తుల రాము, కొప్పినీడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 22:** ప్రముఖ సినీ నటుడు , పద్మభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవ వేడుకలు జీలుగుమిల్లిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జి ఎస్ ఎం గార్డెన్స్‌లో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలోనే కాక సమాజ సేవలో కూడా చిరంజీవి ఒక ఆదర్శం అని అన్నారు .ఆయన స్థాపించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా సంస్థలు వేలాది ప్రాణాలను కాపాడాయని రవికుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలోజీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, టౌన్ ప్రెసిడెంట్ కోల మధు, వీరంకి వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, నరేంద్ర, శేఖర్, జగదాంబ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ దేవుడు శ్రీనివాస్, నేదునూరి లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ తీరు ప్రజాస్వామ్య విరుద్ధం.

# మండల పరిషత్ విప్ మధు



మండలపరిషద్ విప్,అచ్యుతాపురం ఎంపీటీసీ పలివెల మధు

**కపిలేశ్వరపురం, పెన్ పవర్ ఆగస్టు 22 . .** గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం ప్రభుత్వం పంపిన నిధులకు ఆయా పంచాయతీలు పలు తీర్మానాలు పంపితే వాటిని ఆపమని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అనడం ప్రజాస్వామ్య విరుద్ధం అని మండల పరిషత్ విప్,అచ్యుతాపురం ఎంపీటీసీ పలివెల మధు పేర్కొన్నారు. మనం ప్రజాస్వామ్యంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకున్న ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూన్న మనం మన కపిలేశ్వరపురం మండల పరిషత్తు కు సంబంధించి రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగం గా

గ్రామాల అభివృద్ధికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు తీసుకుంటే

ఇవ్వొద్దని నేనే చెప్పానని ఈ నెల 20 న జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో స్థానిక శాసనసభ్యులు జోగేశ్వరావు చెప్పడం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కించపరచడమే అని మధు విమర్శించారు.అలాగే ఎమ్మెల్సీ గానూ,రాష్ట్ర సబార్డినేట్ కమిటీ చైర్మన్ గా ఉన్న తోట త్రిమూర్తులు ప్రోటోకాల్ లేదని కూటమి నాయకులు సర్వసభ్య సమావేశంలో చెప్పడం అంటే ఎమ్మెల్యే వేగుళ్ళ విజ్ఞత ఏంటో అర్థం చేసుకోవచ్చున్నారు.ఎందుచేతనంటే ప్రోటోకాల్ లేకుండా కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయిన తర్వాత రాష్ట్ర సభార్డినేటి కమిటీ చైర్మన్గా తోట త్రిమూర్తులు ఎలా నియమించారు ప్రోటోకాల్ లేకుండా నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్నటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శిలాఫలకాల మీద ఆయన పేరు ఎందుకు ముద్రిస్తున్నారు అని మధు ప్రశ్నించారు.ఎమ్మెల్సీ తోట ను సమావేశాలకి ఎలా పిలుస్తున్నారని కనీస పరిజ్ఞానం

లేకుండా కూటమి నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారే తప్ప మరొకటి కాదన్నారు.ఎన్నికలలకు ముందు జగన్మోహన్ రెడ్డి పెట్టిన సంక్షేమ పథకాలు ఆపం వాటితో పాటు సూపర్ సిక్స్ అనే పథకాలు ఇస్తాం అని ఊరు వాడ మీటింగ్ లు పెట్టిన ప్రతిచోట హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చారు ఇచ్చిన హామీలను అర కొరగా ప్రజలకు ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేసాం అంటున్నారు తప్పా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చినట్లు పూర్తిస్థాయిలో ఈ కూటమి ప్రభుత్వం ఇవ్వలేకపోతుందని విమర్శించారు.కూటమి నాయకులకు మోసం చేయడం, అబద్దాలు చెప్పడం,

దోచుకోవడం ఇదే కూటమి ప్రభుత్వానికి నాయకులకు తెలిసిన విద్య అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగానికి గౌరవం ఇచ్చినట్లయితే

ప్రజాస్వామ్యబద్ధంగా మండల పరిషత్ తీర్మానం చేసిన పనులకు వర్క్ఆర్డర్లు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేస్తూన్నట్లు విప్ పలివెల మధు డిమాండ్ చేశారు.

# అసత్య ప్రసారాలు మానండి




- వైసిపి నాయకులపై మండిపడ్డ
- మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్

**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు22,**గత కొన్ని రోజులుగా పి .గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పి. గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు “పెన్షన్లు తొలగిస్తున్నారు” అంటూ తప్పుడు ప్రసారం చేస్తున్నారని,వారు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ హితవు పలికారు. వాస్తవానికి గత ప్రభుత్వంలో డబ్బులతో మేనేజ్ చేసి తప్పుడు సదరం సర్టిఫికెట్లు ఇప్పించి పెన్షన్లు అనర్హులకు ఇచ్చారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అటువంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా సదరం క్యాంప్ ఏర్పాటుచేసి అర్హులకు పెన్షన్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వంలో 40% కంటే తక్కువ ఉన్న వాళ్ళ కార్యకర్తలకు ఇబ్బడి,ముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసి ప్రజాధనాన్ని దుబారా చేశారని ప్రస్తుతం ఎటువంటి అవినీతికి తావులేకుండా నిజమైన అర్హులకు పెన్షన్లు అందిస్తున్నామని, వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. అబద్దాల పునాదుల మీద ఏర్పడిన వైసీపీ పార్టీ ప్రజలను అబద్దాలతో ఎల్లకాలం మోసం చేయలేదని, ఇదే పంథాలో అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఆపార్టీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు.అర్హులైన ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరక్కుండా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన విడో పెన్షన్ లు కూడా ఈ ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందన్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుచేసుకుంటూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని,ఎవరెన్ని విమర్శలు చేసినా కూటమి ప్రభుత్వ వేగాన్ని అడ్డుకోలేరని,ఇకనైనా కల్లిబొల్లి కబుర్లు కట్టిపెట్టి ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో ఆత్మావలోకనం చేసుకుని పశ్చాత్తాపం చెందాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్యామ్ సుందర్,మధుర రమేష్,పాము శ్రీనుబాబు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి : రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్





**ఆత్రేయపురం, పెన్ పవర్, ఆగస్టు 22:**రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో శుక్రవారం మండలం ర్యాలి గ్రామ పంచాయతీ వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సఖ్యతతో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలు చట్టాలను గౌరవించి శాంతి భద్రతలకు సహకరించాలి, వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

అలాగే రాబోయే దేవీ నవరాత్రి మహోత్సవాలు కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చక్కగా నిర్వహించుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున డిజే బాక్సలు, హీరో ప్లెక్సీలు, ప్రైవేట్ పాటలు, కులాలను రెచ్చగొట్టే విధంగా పాటలు వాడకూడదని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇష్టానుసారంగా వ్యవహరించిన వారిపై సీసీ కెమెరాలు పరిశీలించి ఎవరైతే గొడవలు సృష్టిస్తూ అల్లర్లు చేస్తున్నారో, అటువంటి వారిని గుర్తించి ఉన్నత అధికారుల ఆదేశాల తో రౌడీ షీటర్ ఓపెన్ చేసి వారిని జైల్లో వేయడం జరుగుతుందని సీఐ విద్యాసాగర్ హెచ్చరించారు. రాత్రివేళ కమిటీ సభ్యులు జాగ్రత్తలు వహించాలని, వినాయకుని నిమగ్నం చేసేముందు సంబంధిత రూట్ మ్యాపును పోలీసు వారికి ముందే తెలియచేయాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంఖవరం మండలంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు





**శంఖవరం,పెన్ పవర్, ఆగస్టు 22:**శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దివ్య సన్నిధిలో శ్రావణ మాసం నాల్గవ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. అన్నవరం సరిహద్దు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సుఖశాంతులు, సిరిసంపదలు కై దేవీ వరలక్ష్మి దేవిని ఆరాధించారు. అనంతరం పాల్గొన్న భక్తులందరూ వీర వేంకట సత్యనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు పొందారు.

## సేవా రత్న అవార్డు గ్రహీత నాగేంద్ర చౌదరికి ఘన సన్మానం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 22:** జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామ శివారు వెలసినటువంటి శ్రీ కనక దుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం సేవారత్న అవార్డు గ్రహీత భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు, సామాజిక సేవకులు పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ కొత్తూరు కనకదుర్గ అమ్మవారు మహిమ గల అమ్మవారని కోరిన కోరికలు సిద్ధిస్తాయని ప్రతి శుక్రవారం ఈ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇండియాలో టీచర్ పై విద్యార్థి కాల్పులు.. టీచర్ పరిస్థితి ఎలా ఉందంటే?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకప్పుడు గురువుకి విద్యార్థులు ఎంత ప్రాధాన్యత ఇచ్చేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా గురువు వస్తున్నాడు అని తెలిసిన వెంటనే క్లాస్ రూమ్ లో ఎంతటి అల్లరి చేసేవారైనా ఇట్టే సైలెంట్ అయిపోయేవారు. కానీ కాలం మారే కొద్దీ పిల్లలను దండించాలంటే కూడా ఉపాధ్యాయులు భయపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఉపాధ్యాయులు అందరి ముందు దండిస్తున్నారని మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులు కూడా ఉన్నారు. మరి కొంతమంది ఏకంగా టీచర్లపైనే దాడులు చేసి వారి ప్రాణాలకి ముప్పు తీసుకొస్తున్నారు. సరిగ్గా ఇండియాలో కూడా ఇదే ఘటన చోటు చేసుకుంది. ఒక టీచర్ పై విద్యార్థి నాటు తుపాకీతో కాల్పులు జరిపి.. అందర్నీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆ టీచర్ పరిస్థితి ఎలా ఉంది? అనే విషయం ఆందోళనకరంగా మారింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.

**టీచర్ పై కాల్పులు జరిపిన విద్యార్థి..**

ఇండియా.. ఉత్తరాఖండ్ లోని ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని కాశీపూర్ లో ఒక విద్యార్థి హోంవర్క్ చేయలేదని గురువు మందలించడంతో.. ఆ విద్యార్థి చేసిన పని కలకలం సృష్టిస్తోంది. అసలు విషయంలోకి వెళ్తే.. కాశీపూర్ లోని గురునానక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి హోంవర్క్ చేయలేదట.. దీంతో ఆ విద్యార్థిని ఉపాధ్యాయుడు మందలించాడు. కక్ష పెట్టుకున్న విద్యార్థి అందరి ముందు తనను మందలించాడనే కారణంతో మరుసటి రోజు ఉపాధ్యాయుడి పై నాటు తుపాకీతో కాల్పులు జరపడం కలకలం రేకెత్తిస్తోంది.

**జరిగిందేంటంటే?**

పైగా ఒక విద్యార్థి నాటు తుపాకీతో స్కూల్ లోకి రావడం ఇక్కడ మరింత ప్రశ్నార్థకంగా మారింది.. ఇక అసలేం జరిగింది? అంటే .. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రోజు టీచర్ గగన్ సింగ్.. విద్యార్థి హోంవర్క్ చేయలేదని మందలించారు.. దీంతో కోపంతో రగిలిపోయిన విద్యార్థి.. మరుసటి రోజు ఒక నాటు తుపాకీతో తిరిగి వచ్చి టీచర్ పై కాల్పులు జరిపారు. ఈ ఘటనతో తరగతి గదిలో భయాందోళనలకు దారితీసింది. సదరు విద్యార్థి చేసిన పనికి తోటి విద్యార్థులంతా ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ కాల్పుల్లో టీచర్ గగన్ సింగ్ కి భుజంపై బుల్లెట్ గాయం అవ్వడంతో వెంటనే అప్రమత్తమైన స్కూలు యాజమాన్యం ఆయనను ప్రైవేటు హాస్పిటల్ కి తరలించారు.


**టీచర్ పరిస్థితి ఎలా ఉందంటే?**

చికిత్స అనంతరం ఆయన భుజం నుండి తుపాకిని తొలగించిన వైద్యులు కొద్ది రోజులు అబ్జర్వేషన్ లో ఉంచారు. ఇకపోతే అదృష్టవశాత్తు ఆయనకు ప్రాణాపాయం తప్పడంతో స్కూల్ యాజమాన్యం కూడా ఊపిరి పీల్చుకుంది.. ప్రస్తుతం ఈ ఘటన సంచలనంగా మారింది. టీచర్ పై కాల్పులు జరిపిన విద్యార్థి అక్కడ నుండి పారిపోగా.. పోలీసులు అతడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యార్థికి తుపాకీ ఎలా లభించింది ఇలాంటి తీవ్ర చర్యకు అతడిని ప్రేరేపించింది ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**భగ్గుమన్న నిరసనలు..**

విషయం తెలియడంతో.. ఉధమ్ సింగ్ నగర్ అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ స్కూల్స్ నిరసనను మొదలుపెట్టాయి. ఈ సంఘటనను ఖండిస్తూ.. నిందితుడి పై, అతడికి.తుపాకీ అందించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించాయి. విద్యార్థులలో పెరుగుతున్న ఆవేశం, అక్రమ ఆయుధాలు లభ్యత వంటి సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తోందని.. ముఖ్యంగా ఈ విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని వారు స్పష్టం చేశారు. ఇకపోతే త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ఆ ప్రాంత ఎస్పీ అభయ్ సింగ్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్ మాదాపూర్ హాస్పిటల్ అరుదైన ఘనత



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రైవేట్ హాస్పిటళ్లు అనగానే ముందుగా కళ్ల ముందు మెదిలేది అక్కడి డాక్టర్లు వసూలు చేసే వేలాది, లక్షలాది రూపాయల బిల్లులు. చిన్న జ్వరమో లేక మరేదైనా అనారోగ్య కారణంలో హాస్పిటల్ వెళితే డాక్టర్లు రాసే టెస్టులు, మందులకు భయపడిపోతున్నారు ప్రజలు. అలాంటి ఓ కార్పొరేట్ హాస్పిటల్ కు వెళితే అక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇక సామాన్యులైతే అటు వైపు వెళ్లడానికైతే కనీసం సాహసించరు. అందులో హైదరాబాద్ లాంటి మహానగరంలోని కార్పొరేట్ హాస్పిటల్ అయితే అటు వైపు కన్నెత్తి కూడా చూడు. అలాంటి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ ఓ అరుదైన చికిత్స విజయవంతంగా పూర్తి చేసి ఓఔరా అనిపించుకుంది. ఓ చిన్నారి ప్రాణం నిలబెట్టడంతో పాటు ఆ తల్లిదండ్రులను మనసు గెలుచుకుంది. ఆ వైద్యుల కృషిని ఆనంద బాష్పాలతో కృతజతలు చెప్పింది.

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఒక ఆస్పత్రిలో అకాలంగా పుట్టిన శిశువు వైద్యుల అద్భుత కృషితో బతికి బయటపడింది. సోమాలియాకు చెందిన ఒక మహిళకు ఏప్రిల్ 18న కేవలం 23 వారాల గర్భదాలికలోనే ప్రసవం జరిగింది. ఆ సమయంలో పుట్టిన ఆడబిడ్డ బరువు కేవలం 565 గ్రాములే. ఆసుపత్రిలోని వైద్యులు, నర్సులు 115 రోజుల పాటు శిశువును ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో అత్యంత జాగ్రత్తగా చికిత్స అందించారు. ప్రతి క్షణం ఆ శిశువు ప్రాణం కోసం పోరాటమే సాగింది. ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం, శరీరం బలహీనంగా ఉండటం వంటి సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వైద్య బృందం ప్రత్యేక వైద్యసేవలు అందించింది. ఈ క్రమంలో శిశువు క్రమంగా బరువు పెరిగి, ఆరోగ్యం మెరుగుపడింది. మొదట 565 గ్రాముల బరువుతో పుట్టిన బిడ్డ 115 రోజుల చికిత్స అనంతరం 2 కిలోలకు చేరుకుంది. చివరకు ఆగస్టు 11న వైద్యులు శిశువును తల్లిదండ్రుల ఒడిలోకి అప్పగించారు. ఆరోగ్యంగా డిశ్చార్జ్ అవ్వడంతో తల్లిదండ్రులు ఆనందభాష్పాలు రాల్చారు.

అకాల ప్రసవం జరిగే శిశువులకు ఇలాంటి వైద్య సేవలు అందించడం అంత తేలికైన పని కాదని నిపుణులు చెబుతున్నారు. అత్యాధునిక సదుపాయాలు, వైద్యుల పట్టుదలతోనే ఇది సాధ్యమైందని వారు పేర్కొన్నారు.

ఈ సంఘటన అకాలంగా పుట్టే శిశువులను కాపాడటంలో హైదరాబాద్ వైద్యవర్గం సాధించిన మరో అరుదైన విజయంగా నిలిచింది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి వైసీపీ మద్దతు.. జగన్ పై షర్మిల మాస్ కామెంట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ చీఫ్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణణ్ కు వైసీపీ మద్దతు పలకడాన్ని ఆమె ఆక్షేపించారు. వైసీపీ ముసుగు మళ్లీ తొలగిందని, లోపనున్న కాషాయ కండువా మరోసారి బయటపడిందని షర్మిల ట్వీట్ చేశారు. అంతేకాకుండా ప్రధాని మోదీకి, బీజేపీకి జగన్ బీ–టీంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించిన షర్మిల.. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని ఆరోపించారు. ఇదే సమయంలో బీజేపీ కోసమే రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైసీపీ పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. అందుకే BJP అంటే "బాబు, జగన్, పవన్ అంటూ సూత్రీకరించారు. "ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు. YCPది తెరవెనుక అక్రమ పొత్తు. YCP తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ. ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ." అని షర్మిల ఆరోపించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికలో NDA కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి %జూ%కి సిగ్గుండాలని షర్మిల ధ్వజమెత్తారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్ళీ దాసోహం అయ్యారని ఆరోపించారు. 5 ఏళ్లు దోచుకుతిన్నది దాచుకోడానికే బీజేపీకి జై కొట్టారన్నారు షర్మిల. "ఈ దేశంలో ఓట్ చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసీపీకి కనిపించదు. మోడీ గారు ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంటే విమర్శించడానికి YCP నోరు పెకలదు. మణిపూర్, గోద్రా అల్లర్లలో RSS చేస్తున్న రక్తపాతం మీద మౌనం వహిస్తారు. మోడీ గారి అక్రమాలు బయటపెట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాత్రం ఉవ్వెత్తున లేస్తారు. మోడీకి ఆపద వచ్చిందని అండగా నిలబడతారు. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన RSS వాడికి మద్దతు ఇస్తారా ?" అంటూ షర్మిల సూటి ప్రశ్నలు వేశారు. ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటి ? దీనిపై రాష్ట్ర ప్రజలకు YCP సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు పురస్కరించుకుని వైసీపీ అధినేత జగన్ ను కలవాలని షర్మిల ప్రయత్నిస్తున్నారని రెండు రోజుల క్రితం వార్తలు వచ్చాయి. తమ మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టి కాంగ్రెస్ బలపరిచిన తెలుగు బిడ్డకు మద్దతు ఇవ్వాలని జగన్ ను కోరేందుకు షర్మిల ఆయన అపాయింట్మెంట్ కోరినట్లు ప్రచారం జరిగింది. ఇందులో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియదు కానీ, ఇంతలో తమ మద్దతు బీజేపీ బలపరిచిన ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణణ్ కే అంటూ మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తేల్చేశారు. దీంతో తన ప్రయత్నాలు ఫలించకపోవడంతో షర్మిల ఎదురుదాడి మొదలుపెట్టారు. సెప్టెంబరు 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. అధికార పక్షం ఏకపక్షంగా గెలిచే అవకాశం ఉన్నా, ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తమ అభ్యర్థిగా బరిలోకి దించాయి. ఏపీలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులు కలిపి 35 మంది ఉన్నారు. ఈ ఓట్లన్నీ అధికార పక్ష అభ్యర్థికి పడే అవకాశం ఉందని అంటున్నారు. అయితే తెలుగు సెంటిమెంట్ తెరపైకి తెచ్చి ఏపీ ఎంపీలపై ఒత్తిడి పెంచాలని కాంగ్రెస్ వ్యూహం రచించింది. అయితే ఎన్డీఏ మిత్రపక్షాలుగా టీడీపీ, జనసేన తమ కూటమి అభ్యర్థికే బలపరిచాయి. దీనికి కాంగ్రెస్ పెద్దగా పరిగణించకపోగా, వైసీపీ తమకు మద్దతు పలుకుతుందని భావించింది. ఏపీలో కూటమితో విభేదిస్తున్న వైసీపీ కేంద్రంలో తమతో చేతులు కలుపుతుందని, అనుకున్న ఓట్లు కన్నా ఎక్కువ ఓట్లు వస్తాయని ఊహించింది. అయతే వైసీపీ ముందుగానే ఎన్డీఏ కూటమికి మద్దతు చెప్పడంతో కాంగ్రెస్ షాక్ తిన్నదని అంటున్నారు. ఇందులోభాగంగానే షర్మిల విమర్శలు గుప్పిస్తున్నారని అంటున్నారు.



## ISS చూపించిన అద్భుత దృశ్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతరిక్షంలో భారతదేశం యొక్క అద్భుతమైన దృశ్యాలను, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి వ్యోనుగామి శుభాంశు శుక్లా ఒక వీడియో రూపంలో పంచుకున్నారు. ఈ వీడియో భారతదేశం పై కదులుతున్న ISS ద్వారా తీసిన దృశ్యాలను ప్రతిబింబిస్తుంది. శుభాంశు శుక్లా తన X ఖాతాలో వీడియోను షేర్ చేస్తూ, భారతదేశం యొక్క తూర్పు తీరం నుండి ప్రయాణిస్తున్న ISSలో కనిపించిన ప్రకృతి రూపాన్ని వివరించారు. వీడియోలో, ISS హిందూ మహాసముద్రం మీదుగా ఉత్తరం వైపు ప్రయాణిస్తుండగా, భారతదేశం పట్ల ప్రత్యేకమైన దృశ్యాలు కనిపిస్తాయి. మొదటగా, ఆకాశంలో మెరుపులు వెలిగే దృశ్యాలు కనిపిస్తాయి, అవి కొద్ది క్షణాల్లో మరిగిపోయి, చీకటి ప్రాంతాన్ని కనిపెట్టాయి. ఈ ప్రాంతం అసలు భారతదేశంలోని హిమాలయ పర్వతాల ప్రాంతం. ఇక, అప్పుడు సూర్యోదయం సమయం దగ్గరగా వచ్చినప్పుడు, ప్రకృతిలో వెలుతురు మొదలైంది, ఇది ఒక అద్భుతమైన దృశ్యంగా మార్చబడింది.

శుభాంశు శుక్లా వీడియోపై చేసిన వ్యాఖ్యలలో, "ఇందులో %ఞూ% తూర్పు తీరం వెంబడి ప్రయాణించింది. ఊదా రంగులో కనిపించేవి మెరుపులు. అవి తగ్గి చీకటి ప్రాంతం కనిపించిన సమయంలో హిమాలయ పర్వతాలు కనిపించాయి. ఆ తర్వాత సూర్యోదయం వెలుతురు కనిపించడం గమనించవచ్చు" అని పేర్కొన్నారు. ఈ వింతైన ప్రకృతి దృశ్యాలు మనం చూస్తే, అంతరిక్షం నుండి భారతదేశం ఏ విధంగా కనిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఈ వీడియో %ఞూ%లోని అత్యంత ప్రత్యేకమైన దృశ్యాల ఉద్భవానికి కారణమైన సాంకేతికతను సూచిస్తుంది. అంతరిక్షంలో భారతదేశం పట్ల ఈ నమ్మశక్యమైన అనుభవం, ప్రజలలో ఇంకా ఆసక్తి నింపేలా ఉంటుంది. ఇది ప్రపంచం పై మన దేశాన్ని ఒక కొత్త కోణంలో చూపించడమే కాక, శాస్త్రీయ పరిశోధనల ద్వారా మనం చూడని దృశ్యాలను మరింత దగ్గరగా అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది. ఇక, ఈ వీడియో ప్రపంచానికి భారతదేశం అద్భుతమైన ప్రకృతి, పర్యావరణం, భౌగోళిక వైశిష్ట్యాలను గుర్తుచేస్తూ, అనేక ఆసక్తికరమైన విషయాలను ప్రచారం చేస్తుంది. మనం ఇలాంటి వీడియోలు చూస్తే, తృప్తికరమైన సాంకేతిక విజ్ఞానంతో మన దేశం పై మరింత గర్వంగా ఫీలవుతున్నాము.

# ఎమ్మెల్యేలను ఇరికించేస్తున్న అధికారులు ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు ఎమ్మెల్యేల మెడకు చుట్టుకుంటున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. చాలా విషయాల్లో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు.. ఎమ్మెల్యేలకు ఇబ్బందికర వాతావర ణం సృష్టిస్తున్నాయి. ప్రధానంగా మూడు విషయాలు ఎమ్మెల్యేలకు కంటిపై కునుకులేకుండా చేస్తున్నా యి. అయితే.. ఇది ప్రభుత్వమే తీసుకుంటున్న నిర్ణయంగా వారు చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మాత్రం ఎమ్మెల్యేలకు సెగ తగులుతోంది. దీంతో వారు ఏం చేయాలో తెలియక తల పట్టుకుంటున్నారు. 1) కొత్త పింఛన్లు: ప్రస్తుతం కొత్త పింఛన్ల కోసం.. ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్న జనాలు పెరుగుతున్నా రు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న దరిమిలా.. ఇప్పటి వరకు ఒక్కటి కూడా కొత్త పింఛను రాయలేదు. అలాగని లబ్ధిదారులు లేరా? అంటే.. ఉన్నారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు కూడా అందుతు న్నాయి. వీటిపై చర్యలు తీసుకోవాలని.. అధికారులకు ఎమ్మెల్యేలు చెబుతున్నా.. ఎవరూ వినిపించుకోవ డం లేదు. దీంతో లబ్ధిదారులుగా తమకు అర్హత ఉందని చెబుతున్న ప్రజలు.. ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. వారికి సర్దిచెప్పలేక నేతలు సతమతం అవుతున్నారు.

2) రేషన్ కార్డులు: కొత్త రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఎమ్మెల్యేలకు చిక్కులు తెస్తున్నాయి. తమకు రేష న్ కార్డులు కావాలంటూ.. ఎమ్మెల్యేలకు వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా పరిస్థితి నెలకొంది. కానీ, అధికారులు మాత్రం తమ చేతిలో లేదని.. చెబుతున్నారు. వీరికి సర్ది చెప్పలేక, ప్రజలను బుజ్జగించలేక ఎమ్మెల్యేలు తిప్పలు పడుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే ల పరిస్థితి ఇబ్బందిగానే ఉంది. 3) నిధుల విడుదల: గత ప్రభుత్వంలోను, ఇప్పుడు కూడా.. ఎమ్మెల్యేలకు ప్రభుత్వం నుంచి రూపాయి రావడం లేదు. నియోజకవర్గంలో పనులు చేయించాలంటే.. ఒకప్పుడు ఎమ్మెల్యేలు దగ్గరుండి నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఉండేది. వైసీపీ హయాంలో అసలు సొమ్ములే ఇవ్వలేదు. ఇప్పుడు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు కలెక్టర్లకు అప్పగించారు. కలెక్టర్ ఒప్పుకొంటే తప్ప.. పనులు జరగవు. అవి కూడా.. కలెక్టర్లు చూసి. నిర్ణయించి.. అంచనాలు వేసుకుంటేనే పనులు చేస్తున్నారు. దీనివల్ల ఎమ్మెల్యేలు తల పట్టుకుంటున్నారు. తాము చెబుతున్న పనులు.. ఇప్పుడు అవసరం లేదంటూ.. కలెక్టర్లు పక్కన పెట్టేస్తున్నారని వారు వాపోతున్నారు. దీంతో పనులు జరగక ఇబ్బందులు వస్తున్నాయి. ఇలా.. ఎమ్మెల్యేలు అధికారుల కారణంగా కూడా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్నది వాస్తవం.

# హాస్పిటల్లో చేరిన అంబానీ తల్లి కోకిలాబెన్.. పరిస్థితి విషమం!



**హైదరాబాద్ పెన్ పవర్:** రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ అయినటువంటి ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉంది అంటూ జాతీయ మీడియా ఛానల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి.. మరి ఇంతకీ ముకేశ్ అంబానీ తల్లి కోకిలాబెన్ కి ఏమైంది..? ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వస్తున్న వార్తల్లో ఉన్న నిజమెంత? అనేది ఇప్పుడు తెలుసుకుందాం..

**విషమంగా అంబానీ తల్లి ఆరోగ్యం..**

దిగ్గజ పారిశ్రామికవేత్తగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేతగా..దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎన్నో పేరు ప్రఖ్యాతలు గాంచిన ముకేశ్ అంబానీ అంటే తెలియని వారు ఉండరు.. దేశంలో అత్యంత సంపన్నుడిగా పేరు తెచ్చుకున్న అంబానీ కి సంబంధించి ఏ విషయమైనా సరే క్షణాల్లో చాలా వైరల్ గా మారుతుంది. అయితే అలాంటి ముకేశ్ అంబానీ తల్లి గురించి తాజాగా ఒక సంచలన విషయం వెలుగు లోకి వచ్చింది. అదేంటంటే..ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ గారి ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని, జాతీయ మీడియా ఛానల్స్ లో గత కొద్ది గంటల నుండి వార్తలు వినిపిస్తున్నాయి.

**91 ఏళ్ల వయసులో హాస్పిటల్లో చేరిన కోకిలాబెన్..**

91 ఏళ్ల వయసు ఉన్న ముఖేష్ అంబానీ తల్లి కోకిలాబెన్ వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. దాంతో కోకిలాబెన్ ని వెంటనే ముంబైలోని %ఎచ్% రిలయన్స్ హాస్పిటల్ కి శుక్రవారం ఉదయం తీసుకువెళ్లినట్టు తెలుస్తోంది. కోకిలాబెన్ ని ప్రత్యేకమైన హెలికాప్టర్ ద్వారా హాస్పిటల్ కి తీసుకు వెళ్లినట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది అనే విషయం తెలియడంతోనే అంబానీ కుటుంబ సభ్యులందరూ హుటాహుటిన ముంబైలోని రిలయన్స్ హాస్పిటల్ కి వెళ్తున్న వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇప్పటికే ముకేశ్ అంబానీ ఫ్యామిలీ మొత్తం టైట్ సెక్యూరిటీతో హెచ్ ఎన్ హాస్పిటల్ కి చేరుకున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.అలాగే ముకేశ్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ కూడా ఆయన భార్యతో కలిసి హెచ్ ఎన్ హాస్పిటల్ కి వెళ్లారు..

**ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటే?**

అయితే ఉదయం నుండి కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్టు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు ముకేశ్ అంబానీ ఫ్యామిలీ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన కూడా రాలేదు. అలాగే కోకిలాబెన్ ని జాయిన్ చేసిన హెచ్ఎన్ హాస్పిటల్ నుండి కూడా డాక్టర్లు ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదు.. ప్రస్తుతం కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలుస్తోంది. సీనియర్ డాక్టర్ ల పర్యవేక్షణలో కోకిలాబెన్ కి ట్రీట్మెంట్ అందిస్తున్నట్టు సమాచారం.

# సీరియస్-చర్యలు తప్పవ్-ఆగ్రహం: ఇంతేగా ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇవీ.. తప్పులు చేస్తున్న తమ్ముళ్లకు సంబంధించి టీడీపీలో జరుగుతున్న చర్చ. అంతేకాదు.. అనుకూల మీడియాలో పెద్ద ఎత్తున వస్తున్న వార్తల సారాంశం కూడా. కానీ.. ఎక్కడా చర్యలు తీసుకుంటున్న పరిస్థితి కనిపించడం లేదు. దీంతో తప్పులు చేసిన వారు లైట్ తీసుకుంటున్నారు. మిగిలిన వారు కూడా వీటినే ఆదర్శంగా తీసుకుంటున్నారు. దీంతో ఎక్కడా తమ్ముళ్లకు చెక్ పడడం లేదన్నది తెలిసిందే.

తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత.. ఎక్కువ మంది చెప్పిన మాట ఏంటంటే.. "బాబుగారు.. అలా అంటారు అంతే!. ఏం చేస్తారు. ఎవరిని వదులుకుంటారు?" అనే. మెజారిటీ నాయకుల్లో ఇదే తరహా పరిస్థితి నెలకొంది. అయితే.. చంద్రబాబు సీరియస్ అవుతున్నా.. చర్యలు తీసుకోకపోవడానికి రెండు కారణాలు ఉన్నాయి. వారే తెలుసుకుంటారు అనే ఆలోచనతో పాటు.. అందరూ పెద్ద వాళ్లే అనే ఆలోచన. ఈ రెండు కారణాలతో ఆయన దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారున్నది వాస్తవం.కానీ, అవకాశం ఇచ్చారన్న కారణంగా.. నాయకులను చంద్రబాబు వెనుకేసుకు వస్తున్నట్టు కాదు. గతంలో వైసీపీ నేతలు తప్పు చేస్తే.. వెనుకేసుకువచ్చిన పరిస్థితి ఉంది. అప్పటి ఎంపీ గోరంట్ల మాధవ్ తప్పు చేస్తే.. ఆయనను ఉపేక్షించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తప్పు చేస్తే.. కనీసం పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి కూడా వారాల తరబడి సమయం తీసుకున్నారు. పన్నెత్తు హెచ్చరిక కూడా చేయలేదు. కానీ, అలా కాకుండా.. చంద్రబాబు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నారు. మారాలని కోరుతున్నారు.ఈ సున్నిత విషయాన్ని చంద్రబాబు ఆలోచనను అర్థం చేసుకోలేక పోతున్న తమ్ముళ్లు.. "తప్పులు చేసిన వారిని ఏం చేశారు? మేం చేస్తే మాత్రం తప్పేముంది?" అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామ మే వారికి ఆయుధంగా కూడా మారుతోంది. కానీ, ఇది ఎంత వరకు సమంజసం? అనేది ప్రశ్న. హెచ్చరిక లు, నివేదికలు అని కోరుతున్నారంటే.. ఎమ్మెల్యేల స్థాయికి ఇవి కొరడా ఝుళిపించినట్టే. కానీ, అర్థం చేసుకునే వారు మాత్రం కొరవడుతున్నారు. ఇలానే కొనసాగితే.. వారికి వచ్చే ఎన్నికల నాటికి కష్టాలు ఖాయం అంటున్నారు సీనియర్లు.

# బాబు -బాబో - బాబోయ్ .. !

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు.. మంచివే అయినా.. తమ్ముళ్లలో గుబులు రేపుతున్నాయి. నేరుగా చంద్రబాబు వారిని ఏమీ అనకపోయినా.. ఇటు సోషల్ మీడియాలోను.. అటు ప్రధాన మీడియాలో ను పెద్ద ఎత్తున వస్తున్న విశ్లేషణలు, వార్తలు.. నాయకులను ఉక్కిరి బిక్కిరికి గురి చేస్తున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ పీ-4. ఈ కార్యక్రమం కింద ధనవంతులైన వారు పేదలను దత్తత తీసుకోవాలని చంద్రబాబు చెబుతున్నారు. తాను స్వయంగా 250 కుటుంబాలను దత్తత తీసుకున్నానని పదే పదే చెబుతున్నారు. తీసుకున్నారు కూడా.అయితే.. ఈ పరిణామం.. స్థానికంగా ఎమ్మెల్యేలు, ఎంపీలపైనా ప్రభావం చూపుతోంది. జిల్లాల వారీగా ఉన్న నాయకులపై వార్తలు వచ్చేలా సోషల్ మీడియాలో కామెంట్లు వచ్చేలా కూడా చేస్తోంది. ఇది ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం టీడీపీలో 70 శాతం మంది ఎమ్మెల్యేలు, 90 శాతంమంది ఎంపీలు అత్యంత ధనవంతులు. గుంటూరు ఎంపీ దేశంలోనే అత్యంత ధనవంతుడైన ఎంపీగా ఉన్నారన్నది తెలిసిందే. వీరంతా కూడా పీ-4లో ఎందుకు భాగస్వామ్యం కావడం లేదన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ.అయితే.. వారు మాత్రం అనేక కోణాల్లో ఆలోచన చేస్తున్నారు. పేదరికాన్ని రూపు మాపడం మంచిదే అయినా.. అది సాధ్యం కాదన్నది నిశ్చితాభిప్రాయం. పైగా.. రాజకీయాల్లో ఉన్న నాయకులు చేయలేమని.. చెబుతున్నారు.అలాగని వారిపై వస్తున్న వార్తలను, సోషల్ మీడియా కామెంట్లను మాత్రం వారు ఆపలేక పోతున్నారు. ఈ పరిణామమే .. ఇబ్బందిగా మారింది. దీంతో చంద్రబాబు సంకల్పంపై కొందరు అంతర్గత చర్చల్లో బాబోయ్ అనేస్తున్నారు. వాస్తవానికి చంద్రబాబు ఎవరినీ ఒత్తిడి చేయడం లేదు.పైగా పీ-4లో మార్గదర్శకులుగా చేరేవారు తమ ఇష్టానుసారంగా చేరొచ్చని కూడా ఇటీవల తేల్చి చెప్పారు. ఈ విషయంలో చంద్రబాబు క్లారిటీతోనే ఉన్నారు. అయినప్పటికీ.. ఎంపీలు, ఎమ్మెల్యేలపై మాత్రం ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో తాజాగా ఒకరిద్దరు ఎంపీలు.. పీ-4లో నేరుగా తాము జోక్యం చేసుకోకుండా. కొంత మేరకు ఫండ్ ఇస్తామని.. పీ-4 ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు కు సూచనలు చేశారు. ఇది కూడా మంచిదే. సమాజంలో అందరూ నేరుగా దత్తత తీసుకోకపోయినా.. ఫండ్ ఇచ్చేందుకు రెడీగా ఉంటారు. మరి దీనిని సాకారం చేస్తే.. చంద్రబాబు ఆశయం పరుగులు పెట్టే అవకాశం ఉంటుంది.

# మెగాస్టారే కాదు..మద్రాసు పుట్టిందీ ఈరోజే..హైదరాబాద్ కంటే చిన్నదే

**హైదరాబాద్ పెన్ పవర్:** మదరాసీ.. ఈ పదం ఒకప్పుడు దక్షిణ భారతదేశానికి ప్రతీక..! తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, కేరళ ఎక్కడివారైనా సరే.. ఢిల్లీ వెళ్తే మదరాసీ అనే అనేవారట..! అలాంటి నగరం కాలక్రమేణా చెన్నపట్టణం నుంచి చెన్నైగా మారింది... 30 ఏళ్ల కిందట మద్రాస్ పేరు చెన్నైగా మార్చినప్పుడు అందరూ కాస్త పలికేందుకు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు మాత్రం అలవాటు పడ్డారు.ఆగస్టు 22ను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజుగా అందరూ చూస్తారు... కానీ, ఈ రోజు మద్రాస్ పుట్టిన రోజు...! అఫ్ కోర్స్.. మెగాస్టార్ చిరంజీవి నటుడిగా పుట్టింది మద్రాస్ లోనే అనుకోండి. అందుకే ఏటా ఈ రోజున మద్రాస్ డే వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ సంప్రదాయం కూడా ఎప్పటినుంచో రాలేదు.. 2004 నుంచి మొదలైంది.



**ఇలా పుట్టింది మద్రాస్....**

బ్రిటిషర్లు మన దేశానికి వచ్చి ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట వ్యాపార కార్యకలాపాలు నిర్వహించసాగారు. అలాంటి సమయంలో 1639 ఆగస్టు 22న అప్పటి రాజు నుంచి కొంత భూమిని కొని సెయింట్ జార్జ్ కోటను నిర్మించారు. అలా దానిచుట్టూ స్థానికులు, బ్రిటిషర్లూ నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. చివరకు అదే పెద్ద మద్రాస్ గా ఎదిగింది. ఆగస్టు 29న ఈస్ట్ ఇండియా కంపెనీ భూమిని కొనుగోలు చేసింది కాబట్టి.. ఆ రోజును మద్రాస్ డే అంటూ 1939లో నిర్ణయించారు. కానీ, తర్వాత ఎవరూ పట్టించుకోలేదు.

**2004 నుంచి మొదలుపెట్టి...**

మద్రాస్ చారిత్రక నేపథ్యం, కల్చర్ ను కాపాడే ఉద్దేశంతో మైలాపోర్ టైమ్స్ పేపర్ ఎడిటర్ విన్సెంట్ డిసౌజా, ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎడిటర్ శశినాయర్, చరిత్రకారుడు ముత్తయ్య చొరవ చూపడంతో 2004 నుంచి క్రమం తప్పకుండా మద్రాస్ డేను నిర్వహిస్తున్నారు. అలా ఆగస్టు 22న నగరం చరిత్రను వివరిస్తూ, సదస్సులు, మారథాన్ పరుగు నిర్వహిస్తుంటారు. చారిత్ర కట్టడాలు, పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యతను వివరించేలా ఎగ్జిబిషన్లు, స్టాల్స్ ఏర్పాటు చేస్తుంటారు.

**సినీ నగరి.. ఆటోమొబైల్ రాజధాని..**

ఓ 25 ఏళ్ల కిందటి వరకు దేశంలోని నాలుగు ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు అంటూ ఢిల్లీ, ముంబై, కోల్ కతాలతో పాటు చెన్నై పేరు చెప్పేవారు. అంటే, అప్పటికే చెన్నై దేశంలోని పెద్ద నగరాల్లో ఒకటిగా మారిందిన్నమాట. ఇక అమెరికాలో ఆటోమొబైల్ కు పేరుగాంచిన నిడెట్రాయిట్ తో చెన్నైను పోలుస్తారు. చెన్నై పారిశ్రామిక ప్రగతిని సూచించేలా ఇలా పిలుస్తారు. ఇక మరీ ఆసక్తికరం ఏమంటే.. 30 ఏళ్ల కిందటి వరకు చెన్నై (మద్రాస్) దక్షిణ భారత సినీ పరిశ్రమలు (తమిళ, కన్నడ, తెలుగు, మలయాళం) అన్నింటికీ కేంద్రం. ఆ తర్వాత ఒక్కోటి తమ సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అంటే.. ఒకప్పుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ నుంచి కన్నడ కంఠీరవ రాజ్ కుమార్, తమిళ తెరవేల్పు ఎంజీఆర్ అందరూ చెన్నైలోనే ఉండేవారన్నమాట.

**మద్రాస్ కొరియర్... హైదరాబాద్ కంటే చిన్నదే..**

1996లో డీఎంకే ప్రభుత్వం మద్రాస్ పేరును చెన్నైగా మార్చింది. 'మద్రాస్ కొరియర్' అనేది ప్రపంచంలోనే రెండో అతి ప్రాచీన ఆంగ్ల పత్రిక. దీన్ని 1785లో ప్రారంభించారు. ఇప్పటికీ నడుస్తోంది.

ఇక మద్రాస్ పుట్టింది 1639లో అనుకుంటే దాని వయసు 386 ఏళ్లు. అంటే మన హైదరాబాద్ కంటే మద్రాస్ చిన్నదే అనుకోవాలి. ఎందుకంటే.. హైదరాబాద్ కు 1591లో మొహమ్మద్ కులీ కుతుబ్ సా చేతుల మీదుగా పునాదిరాయి పడింది. ఈ లెక్కన చూస్తే హైదరాబాద్ కంటే చెన్నై దాదాపు 50 ఏళ్లు చిన్నది. కానీ, హైదరాబాద్ కంటే ముందే పెద్ద నగరంగా ఎదిగింది. బహుశా సముద్రం తీరం ఉండడమే కారణం కావొచ్చేమో..?

# నవారో.. ట్రంప్ వాణిజ్య యుద్ధ వ్యూహకర్త.. భారత్ పాలిట విలన్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా టారిఫ్‌ల మహారాజ్.. మనకు వస్తువులు అమ్మి.. ఆ డబ్బుతో రష్యా నుంచి చమురు కొని ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా సహకరిస్తోంది.. ఈ మాటలు అన్నది ఏ శత్రు దేశం నాయకుడో కాదు..! సాక్షాత్తు అగ్ర రాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు వాణిజ్య సలహాదారు. అసలు రెండు దేశాల మధ్య టారిఫ్‌ల వార్ కు ఆయనే సూత్రధారి అనడంలో సందేహం లేదు. ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ ల అమలు ఈ నెల 27 నుంచి కాకుండా మరికొన్ని రోజులు వాయిదా పడుతుందని ఏమూలనో ఉన్న ఆశలను కూడా చిదిమేస్తున్నారు.



**ట్రంప్ ను ముంచే సలహాదారు....!**

అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ సలహాదారు నవారో గురించి టెస్లా అధినేత మస్క్ ను అడిగితే బాగా చెబుతారు. అతడిని మూరు?డు అని కూడా అంటారు. ఇప్పుడ ఈ నవారోనే భారత్-అమెరికా సంబంధాలపై పెట్రోల్ చల్లుతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని తప్పుబడుతున్నారు. ప్లాన్ ప్రకారం రష్యా నుంచి చమురు కొంటూ భారత్ లాభపడుతోందని నిందిస్తున్నారు. భారత్ టారిఫ్ లు అధికం అని.. రష్యా చమురుతో ఆ దేశ రిఫైనరీలు అధిక లాభాలు గడిస్తున్నాయని ఆరోపించారు. అసలు భారత్ కు రష్యా చమురు అవసరం లేదని అంటున్నారు. రష్యా పట్ల ఆ దేశం వైఖరి మార్చుకోవాలని సూచిస్తున్నారు.

**సంబంధాలను దెబ్బతీసేలా...**

భారత్-అమెరికా సంబంధాలు గత మూడు దశాబ్దాలుగా బలపడుతున్నాయి. వాటిని నవారో తన వివాదాస్పద ప్రకటనల ద్వారా విచ్ఛిన్నం చేస్తున్నారనే అభిప్రాయం నెలకొంది. అయితే, ట్రంప్ ఇచ్చిన స్వేచ్ఛ నవారోకు పట్ట పగ్గాలు లేకుండా చేస్తోంది. 75 ఏళ్ల నవారో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడు అయినప్పుడు కూడా వాణిజ్య సలహాదారుగా ఉన్నారు. అయితే, ఆయన పవర్తన ట్రంప్ సొంత పార్టీ రిపబ్లికన్లకే నచ్చడం లేదు. ఒకప్పటి డెమోక్రాట్ అయిన నవారో.. వియత్నాంపై అమెరికా సాగించిన యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కాలిఫోర్నియాలో ఉద్యమాలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ లో పీహెచ్డీ చేసిన నవారోకు ఎన్నికల్లో గెలిచిన చరిత్ర లేదు.

**మస్క నే వెళ్లగొట్టిన మొనగాడు...**

-1990ల్లో జాతీయవాదిగా మారిన నవారో... స్వేచ్ఛా వాణిజ్యాన్ని వ్యతిరేకిస్తూ, రక్షణాత్మక వాణిజ్య విధానాలను సమర్థించడం చేశారు. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక కూడా వాణిజ్య సలహాదారుగా నియమితులైన నవారో... ఎలాన్ మస్క్ ను ట్రంప్ నకు దూరం చేశారు. వస్తూనే అల్యూమినియం దిగుమతులపై 25శాతం సుంకం విధించడంలో కీలక పాత్ర పోషించారు. విదేశాల్లో తయారైన విడిభాగాలతో అమెరికాలో కార్లు తయారు చేస్తారని మస్క్ ను నిందించి.. ఆయనను కార్ అసెంబ్లర్ అంటూ దూషించారు.

-భారత్ పై టారిఫ్ ల విషయంలో ట్రంప్ ను రెచ్చగొడుతున్నది నవారోనే అని అభిప్రాయం. లిలిరష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగితే ట్రంప్ నకు నోబెల్ శాంతి బహుమతి వస్తుంది. అది జరగాలంటే.. ఒత్తిడి పెంచేలా రష్యా నుంచి భారత్ చమురు కొనకూడదులిలి అనేది నవారో విచిత్ర ప్రతిపాదన.

-2020లో ట్రంప్ రెండోసారి అధ్యక్ష ఎన్నికకు పోటీ చేసి ఓడిపోయాక క్యాపిటల్ హిల్స్ వద్ద ఆయన మద్దతుదారులు సమావేశమై అనంతరం అల్లర్లకు దిగారు. ఇందులో నవారోనే కీలకంగా పేర్కొంటారు. అందుకే ఆయనను అమెరికా కాంగ్రెస్ విచారణకు పిలిచింది. కానీ, ఆయన వెళ్లలేదు. దీంతో నాలుగు నెలల జైలు శిక్ష విధించగా నవారో దానిని అనుభవించారు.

# టీడీపీ పార్టీ క్యాడర్ వీక్...గవర్నమెంట్ స్ట్రాంగ్...నెక్ట్స్ పరిస్థితి ఏంటి ?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఎలా ఉంది అంటే బలంగానే ఉంది అని జవాబు వస్తుంది. చంద్రబాబు అసలే వ్యూహకర్త. ఆయనకు తోడు అన్నట్లుగా మరో రెండు పార్టీలు వచ్చి చేరాయి. దాంతో మూడు పార్టీలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అత్యంత పటిష్టంగా ఉంది. పైగా బాబు అనుభవశాలి కావడంతో కూటమిలో ఎలాంటి లుకలుకలు లేకుండా చూసుకుంటున్నారు. అంతా ఒక మాట ఒకే బాటగా ముందుకు సాగుతున్నారు.

**సూపర్ సిక్స్ తో దూకుడు :**

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో మెజారిటీని టీడీపీ ప్రభుత్వం అమలు చేసి చూపించింది. సాధారణంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను పెద్దగా నిలబెట్టుకోలేదని ఒక విమర్శ ఉంది. ఈసారి మాత్రం అలాంటిది ఏదీ లేకుండా సాధ్యమైనంత త్వరగానే హామీలను నెరవేర్చడం ద్వారా టీడీపీ కూటమి ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. సూపర్ సిక్స్ హామీలు కూటమి ప్రభుత్వం నెరవేర్చలేదని వైసీపీ భావించినా అలాంటిది ఏదీ లేదని నిరూపించింది. దాంతో సూపర్ సిక్స్ హామీలతో కూటమి ప్రభుత్వం పూర్తి బలంగా ఉంది అని నివేదికలు వస్తున్నాయి.

**దూసుకుని పోతున్న వేళ :**

అలా కూటమి ప్రభుత్వం బ్రేకుల్లేని బండిగా దూసుకుని పోతున్న వేళ టీడీపీకి అడ్డు అవాంతరాలు విపక్షాల నుంచి అయితే రావడం లేదు అని అంటున్నారు. మరెక్కడ నుంచి అంటే పార్టీ క్యాడర్ నుంచే అని చెబుతున్నారు. వింతగా విచిత్రంగా ఉన్నా ఇదే నిజం అని అంటున్నారు. ఎంతో క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అంటే మాకెందుకు అన్న నిర్లిప్తతతో ఉంటున్నారు అని అంటున్నారు. పనిచేయడం లేదని అంటున్నారు. వైసీపీలో క్యాడర్ సహాయ నిరాకరణ ఎలా ఉందో అచ్చం అలాగే టీడీపీలో ఉంది అని అంటున్నారు.

**కేసులు ఎందుకు పెట్టించుకోవాలి :**

మరీ దూకుడు చేస్తూ జనంలో ఉంటూ గట్టిగా పనిచేస్తే రేపటి రోజున వైసీపీ ప్రభుత్వం వస్తే తమ మీద కేసులు పడతాయని కార్యకర్తలు అంటున్నారని టాక్ ఉందిట. అంతే కాదు ప్రభుత్వం పథకాల మీద దృష్టితో ఉంది. దాంతో క్యాడర్ తో గ్యాప్ అయితే వస్తోంది అని అంటున్నారు. ఇక ఎమ్మెల్యేల తీరు చూస్తే అది కూడా ఇబ్బందిగానే ఉంది అని అంటున్నారు. ఎవరి స్థాయిలో వారు చేస్తున్న దూకుడు వల్ల అవినీతి ఎక్కువగా గ్రౌండ్ లెవెల్ లో ఉందని అంటున్నారు. ఎమ్మెల్యేల అవినీతి మీద కథలు కథలుగా వస్తున్నా చంద్రబాబు అయితే సరైన యాక్షన్ తీసుకోవడం లేదు అన్న చర్చ కూడా ఉంది. బహుశా ఈ రకమైన ధైర్యం వల్లనే వారు మరింత స్పీడ్ పెంచి తమకు తోచినట్లుగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు.

**ప్రభుత్వానికే మార్కులు కానీ :**

ప్రభుత్వం బాగానే పనిచేస్తోంది అన్నది సాదర జనంలో వస్తున్న మాట. ఆ విధంగా మంచి మార్కులు పడుతున్నాయి. కానీ పార్టీ తీరే టీడీపీలో బాగా లేదని అంటున్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్నది పై స్థాయికి తెలియదా తెలిసినా యాక్షన్ తీసుకోలేకపోతున్నారా అన్నదే అంతా ఆలోచిస్తున్నారు. ఇక ఎమ్మెల్యేలు చాలా మంది పార్టీ ఆఫీసు ముఖం కూడా చూడడం లేదంటే ఆలోచించుకోవాల్సిందే అని అంటున్నారు. సంపాదనలో పడిన నేపథ్యంలో వారి వల్లనే జనంలో వ్యతిరేకత అయితే వేగంగా వస్తోంది అంటున్నారు.

ఎంత ప్రభుత్వం బాగా పనిచేసినా పార్టీ తీరు కూడా బాగుంటేనే మేలు జరుగుతుందని అంటున్నారు. అందువల్ల పార్టీని కూడా సూపర్ అనేలా హైకమాండ్ సరైన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. లేకపోతే తర్వాత పరిస్థితి ఏమిటి అన్నదే పెద్ద ప్రశ్నగా మిగిలిపోతుందని అంటున్నారు. ఈ విషయంలో అయితే ఎవరికి వారుగానే పార్టీ హితైషులుగా సలహాలు సూచనలు ఇస్తున్నారు. మరి పెద్దలు ఫోకస్ పెట్టాల్సిందే అంటున్నారు. సో మొత్తానికి అదన్న మాట అసలు మ్యాటర్.

యుఎస్ ఓపెన్ డ్రా రిలీజ్.. అందరి చూపు ఆ ముగ్గురిపైనే..

# తొలి రౌండ్‌లోనే జొకోవిచ్‌కు టఫ్ ఫైట్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెన్నిస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న యూఎస్ ఓపెన్ డ్రా వచ్చేసింది. ఆదివారం (ఆగస్టు 24) నుంచి మొదటి రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గా వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ సిన్నర్ బరిలోకి దిగనున్నాడు. హార్డ్ కోర్ట్ లో తిరుగులేకుండా దూసుకెళు తున్న సిన్నర్ మరో టైటిల్ పై కన్నేశాడు. 2024లో హార్డ్ కోర్ట్ లో జరిగిన రెండు గ్రాండ్ స్లామ్స్ టైటిల్స్ తో పాటు ఈ ఏడాది హార్డ్ కోర్ట్ లో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్ ను సిన్నర్ కైవసం చేసుకున్నాడు. తిరుగులేని ఫామ్ లో ఉన్న ఈ ఇటలీ ప్లేయర్ హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగబోతున్నాడు. తొలి రౌండ్ లో కోప్రివ్ తో సిన్నర్ టైటిల్ వేట ప్రారంభించనున్నాడు. జొకోవిచ్, అల్కరాజ్ లేకపోవడంతో తన డ్రా లో లేకపోవడంతో అలవోకగా ఫైనల్ కు చేరుకునే అవకాశం కనిపిస్తోంది. సెర్బియా లెజెండ్ నోవాక్ జొకోవిచ్ 38 ఏళ్ళ వయసులో గ్రాండ్ స్లామ్ సాధించాలని ఆరాటపడుతున్నాడు. జొకోవిచ్ కు రెండేళ్లుగా గ్రాండ్ స్లామ్ టైటిల్ లేదు. ఎలాగైనా యూఎస్ ఓపెన్ గెలిచి తిరిగి పుంజుకోవాలని భావిస్తున్నాడు. తొలి రౌండ్ లోనే ఈ సెర్బియా స్టార్ కు కఠినమైన డ్రా ఎదురైంది. 19 ఏళ్ళ లెర్నర్ టియెన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. టియెన్ 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ నాలుగో రౌండ్ లో డేనియల్ మెద్వెదేవ్‌ను ఓడించాడు.

స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్‌తో రీల్లీ ఒపెల్కాతో తన తొలి మ్యాచ్ ఆడనున్నాడు. నాలుగో రౌండ్ లో 2021 ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్ తో తలపడే అవకాశం ఉంది. ఇటీవలే టొరంటో టైటిల్ గెలిచి ఊపు మీదున్న బెన్ షెల్టన్ లేదా 2022 ఫైనలిస్ట్ కాస్పర్ రూడ్ లలో ఒకరితో క్వార్టర్ ఫైనల్స్ ఆడనున్నాడు. సెమీస్ లో జొకోవిచ్, ఫైనల్లో సిన్నర్ ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. టేలర్ ఫ్రిట్జ్,అలెగ్జాండర్ జ్వెరెవ్, జాక్ డ్రేపర్,బెన్ షెల్టన్ తొలి గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ గెలవాలనే ఆశతో ఉన్నారు. 2014 ఛాంపియన్ మారిన్ సిలిక్ అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు.

# అసాధ్యం అనుకుంటే అద్భుతం జరిగింది.. 29 బంతుల్లోనే 102 పరుగులు ఫినిష్



**హైదరాబాద్ పెన్ పవర్:** టార్గెట్ 40 బంతుల్లో 102 పరుగులు.. కొట్టాల్సిన రన్ రేట్ 15 ఉంది. క్రీజ్ లో పెద్దగా హిట్టింగ్ చేయలేని జోర్డాన్ కాక్స్, సామ్ కరణ్. ఇలాంటి పరిస్థుల మధ్య ఆ జట్టు గెలవడం దాదాపుగా అసాధ్యం. ఒకవేళ గెలిచినా చివరి వరకు మ్యాచ్ వెళ్లడం ఖాయం. కానీ హండ్రెడ్ లీగ్ లో సంచలనం చోటు చేసుకుంది. ట్రెంట్ రాకెట్స్ పై ఓవల్ ఇన్విన్సిబుల్స్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. చివరి 40 బంతుల్లో 102 పరుగులు చేయాల్సిన దశలో టార్గెట్ మరో 11 బంతులు మిగిలించి ఫినిష్ చేయడం హైలెట్ గా మారింది. జోర్డాన్ కాక్స్ (58), సామ్ కుర్రాన్ (54) ధాటికి ట్రెంట్ రాకెట్స్ బౌలర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. ఛేజింగ్ లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ కు మంచి ఆరంభం దక్కలేదు. మొదటి 60 బంతులు ముగిసేసరికి కేవలం 70 పరుగులు మాత్రమే చేసింది. అయితే ఇక్కడ నుంచి అసలు విధ్వంసం మొదలైంది. 60 నుంచి 65 మధ్య 19 పరుగులు వచ్చాయి. కాక్స్ ఒక సిక్స్ కొడితే కరణ్ రెండు సిక్సర్లకు కొట్టాడు. ఆ తర్వాత సామ్ కుక్ వేసిన ఓవర్లో ఏకంగా 32 పరుగులు వచ్చాయి. అతను వేసిన 5 బంతుల్లో ఏకంగా 32 పరుగులు రావడంతో మ్యాచ్ ఒక్కసారిగా ఇన్విన్సిబుల్స్ వైపు మళ్లింది. రెండు 60 నుంచి 70 బంతుల మధ్య 51 పరుగులు రావడం విశేషం. స్టయినీస్ (81-85) వేసిన ఓవర్లో 25 పరుగులు రావడంతో మ్యాచ్ పై ట్రెంట్ రాకెట్స్ ఆశలు వదిలేసుకుంది. 87, 88 బంతులకు ఫోర్లు కొట్టి కాక్స్ జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ నిర్ణీత 100 బంతుల్లో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. రాకెట్స్ ఇన్నింగ్స్‌ను జో రూట్ (41 బంతుల్లో 76) టాప్ స్కోరర్ గా నిలిచాడు. లిండే 8 బంతుల్లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్ తో 25 పరుగులు చేసి మెరుపులు మెరిపించాడు. లక్ష్య ఛేదనలో ఓవల్ ఇన్విన్సిబుల్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసి విజయం సాధించింది.

# చిన్నస్వామిలో వరల్డ్ కప్ మ్యాచ్‌లు లేవు.. వేరే స్టేడియానికి తరలించిన ఐసీసీ



**హైదరాబాద్ పెన్ పవర్:** సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఐసీసీ విమెన్స్ వరల్డ్ కప్ వేదికలో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి బెంగళూరులోని ఐకానిక్ ఎం. చిన్నస్వామి స్టేడియం ఆతిథ్య హక్కులను కోల్పోయింది. ఈ స్టేడియంలో మ్యాచ్ లు జరగవని ఐసీసీ శుక్రవారం (ఆగస్టు 22) కన్ఫర్మ్ చేసింది. 2025 జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో విషాదం చోటు చేసుకోవడమే ఇందుకు కారణం. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. ఇందులో భాగంగా ఈ స్టేడియంలో వరల్డ్ కప్ మ్యాచ్ లు కూడా వేరే స్టేడియానికి మార్చారు. ఈ స్టేడియంలో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను ఇప్పుడు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంకు తరలించారు. షెడ్యూల్ ప్రకారం టోర్నమెంట్ తొలి మ్యాచ్ తో పాటు సెమీఫైనల్ జరగాల్సి ఉంది. "ఊహించని పరిస్థితుల కారణంగా షెడ్యూల్‌ను సర్దుబాటు చేసి వేదికను మార్చాల్సి వచ్చింది. అత్యుత్తమ మ్యాచ్ లను అందించగలిగే ఐదు ప్రపంచ స్థాయి వేడుకలు ఉండడం మాకు సంతోషంగా ఉంది".అని ఐసిసి చైర్మన్ జే షా అన్నారు.ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ .. ఈ జట్లు వరల్డ్ కప్ కోసం పోటీ పడనున్నాయి. ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. సొంత దేశంలో టోర్నీ కావడంతో భారత్ హాట్ ఫేవరెట్. భారత్ చివరగా 2013లో ప్రపంచ్ కప్?కు ఆతిథ్యం ఇవ్వగా.. ఈ టోర్నీలో ఇండియా ఉమెన్స్ టీమ్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. 2017లో లార్డ్స్‌లో జరిగిన ఫైనల్‌లో ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోవడంతో వన్డే వరల్డ్ కప్ భారత మహిళలకు కలగానే మిగిలింది. ఈ సారి టోర్నీ భారత్?లోనే జరుగుతుండటంతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మొత్తం ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీ 2025, సెప్టెంబర్ 30 నుంచి 2025 నవంబర్ 2 వరకు భారత్, శ్రీలంకలోని ఐదు వేదికలలో హైబ్రిడ్ మోడ్?లో జరగనున్నట్లు ఐసీసీ వెల్లడించింది. భారత్?లోని ముంబై, గౌహతి, ఇండోర్, విశాఖపట్నం స్టేడియాల్లో మ్యాచులు జరగనున్నాయి. పాకిస్తాన్ తమ మ్యాచ్‌లను శ్రీలంక కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడనుంది. భద్రతా కారణాల దృష్ట్యా పాక్ వెళ్లేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీని హైబ్రిడ్ మోడ్?లో నిర్వహించి.. భారత్ ఆడే మ్యాచులను దుబాయ్ వేదికగా నిర్వహించారు.

# నటవారసుడంటే పడి చస్తున్న లారిస్సా బోనెస్సి

పూనమ్ బజ్వా ఫ్యాషన్‌కి నిప్పు పెడుతోంది





సోనమ్ బజ్వా దీవెనలలో నివసిస్తున్నారు



కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన 'ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్' ప్రోమో ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రోమోలో దర్శకుడిగా ఆర్యన్ ఖాన్ ప్రతిభను చూపాడని ఇండస్ట్రీ వర్గాలు ప్రశంసించాయి. ముఖ్యంగా టీజర్ విడుదలైన తర్వాత, కరణ్ జోహార్ - అనన్య పాండే సహా పలువురు సినీ ప్రముఖులు ఆర్యన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. వెబ్ సిరీస్ రాక కోసం ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నామని ప్రకటించారు.

అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి ప్రశంసల సంగతి అటుంచితే, ఆర్యన్ జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి లారిస్సా బోనెస్సీ ప్రశంస గురించే ప్రపంచం ఎక్కువగా పట్టించుకుంటోంది. ఆర్యన్ విదేశీ బ్యూటీ లారిస్సాతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు చాలా కాలంగా ఉన్నాయి. బ్రెజిలియన్ బ్యూటీ ఆర్యన్ తో సాన్నిహిత్యాన్ని ఎక్కువగా కోరుకుంటోంది. అందుకే ఇప్పుడు లారిస్సా పొగడ్త మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది.

ఇంతకీ లారిస్సా ఏమని పొగిడేసింది? అంటే... టీజర్ యూట్యూబ్ లో విడుదల కాగానే... "అన్‌స్టాపబుల్.., సాటిలేనిది.. నిజంగా ప్రపంచంలో ఒ1! గర్వించదగిన ప్రయత్నం.. తక్కువ అంచనాతో ఎక్కువగా రీచ్ అవుతుంది!" అంటూ వ్యాఖ్యను జోడించింది. ఆర్యన్ విషయంలో లారిస్సా మరీ ఇంతగా ఎందుకు ఎమోషనల్ అవుతోంది? అనేది అందరిలో సందిగ్ధతను నింపుతోంది. అసలింతకీ ఆర్యన్ తో లారిస్సా బాండింగ్ ఎలాంటిది? అనేది స్పష్టం కావాల్సి ఉందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు.లారిస్సా బోనెసి ఎవరు? అంటే.. ప్రముఖ నటి కం మోడల్. 1990 మార్చి 28న బ్రెజిల్‌లో జన్మించిన ఈ బ్యూటీ బాలీవుడ్, టాలీవుడ్ కి సుపరిచితురాలు. రాజ్ అండ్ డి.కె 2013 యాక్షన్ కామెడీ 'గో గోవా గాన్'లో కనిపించింది. టాలీవుడ్ లో సాయి ధరమ్ తేజ్ యాక్షన్-కామెడీ తిక్కలో కథానాయికగా ఆడిపాడింది. ఇవేగాక కొన్ని సౌత్ సినిమాల్లోను నటించింది. ఓలే, లాంకోమ్, లెవిస్ వంటి కొన్ని టాప్ బ్రాండ్స్ ప్రకటనల ప్రచారాలలో కూడా భాగమైంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com